


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 120, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బ్రాండ్ ఇమేజ్ కోసమే

# రేవంత్ హైడ్రా.?

### - ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ తర్వాత ఈయనేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైడ్రా ఇప్పుడు తెలంగాణలో హాట్ హాట్ న్యూస్. నిన్నమొన్నటి వరకు హైడ్రా అంటే అంత పెద్దగా ఎవరికీ తెలియదు. హైడ్రా కమిషనర్ గా పోలీస్ ఆఫీసర్ రంగనాథ్ బాధ్యతలు చెపట్టిన తర్వాత హైడ్రా అంటే హైదరాబాద్ లోని చెరువు భూములు ఆక్రమించిన బడాబాబులు అదిరిపోతున్నారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ. ఈ ఏజెన్సీ ఇప్పుడు ఇంతగా బలోపేతం అవడానికి, దూకుడుగా పని చేయడం వెనుక రాజకీయ కారణాలున్నాయా ? అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా హైదరాబాద్ లోని చెరువు భూముల కబ్జాదారులను వదిలేది లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ సభ్యులైనా, స్వంత పార్టీ వారైనా, వీఐపీలయినా సరే చెరువు ఎఫ్.టీ.ఎల్ లో లేదా బఫర్ జోన్లో కట్టడాలు నిర్మిస్తే కూల్చక తప్పదని వార్నింగ్ కూడా ఇచ్చారు. భగవద్గీత స్ఫూర్తితో తాను ఈ పని చేస్తున్నట్లు చెప్పారు. దానికి తగ్గట్టుగానే బీఆర్ఎస్ నుండి తన పార్టీలో చేరిన దానం నాగేందర్ అనుచరుడి కట్టడం, కాంగ్రెస్ నేత పల్లం రాజు బంధువుల కట్టడాలను హైడ్రా కూల్చి వేసింది. ఎం.ఐ.ఎం ఎమ్మెల్యేలు మహ్మద్ ముబీన్, ఎం.ఐ.ఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా కు సంబంధించిన నిర్మాణాలను చెరువు భూముల్లో ఉన్న ఆక్రమణల పేరుతో హైడ్రా కూల్చి వేసింది. కేటీఆర్ ఆధీనంలోఉన్న

6లో..

## జమ్మూ కాశ్మీర్ ఎన్నికల రెండో విడత నోటిఫికేషన్ జారీ




**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది జమ్మూ కాశ్మీర్. దశాబ్ద కాలం తరువాత ఆ కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను సైతం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవలే విడుదల చేసింది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 90. తొలి దశలో పుల్వామా, అనంత్‌నాగ్, షోపియాన్, కుల్గాం, రాంబన్, కిష్తవార్, దోడా జిల్లాల్లో 24 స్థానాలకు సెప్టెంబర్ 18వ తేదీన ఓటింగ్ జరుగనుంది. గందర్‌బాల్, శ్రీనగర్, బుద్గాం, పూంఛ్, రియాసి, రాజౌరి జిల్లాల్లో గల 26 స్థానాలకు సెప్టెంబర్ 25న రెండో దశలో పోలింగ్ ఉంటుంది. అక్టోబరు 1వ తేదీన చివరి దశలో బండీపొర, కుప్వారా, బారాముల్లా, ఉధంపూర్, జమ్మురీ, సాంబా, కథువా జిల్లాల్లో 40 సీట్లల్లో పోలింగ్ షెడ్యూల్ అయింది. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, అప్నీ పార్టీ, డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ, సీపీఎం ఈ ఎన్నికల బరిలో నిల్చోనున్నాయి.

6లో..

## జీతం కోసం ఇంగ్లిష్, జీవితం కోసం తెలుగును నేర్పిస్తాం

- ఇంగ్లీష్ వస్తే ఉద్యోగాలు వస్తాయనుకోవడం పొరపాటే
- వైఎస్ జగన్ ప్రభుత్వం ఇంగ్లిష్ భాషే జీవితం అన్న విధంగా వ్యవహరించిందని విమర్శ
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం
- వేడుకలకు హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్




విజయవాడ (ప్రశ్న న్యూస్) విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రి కందుల దుర్గేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పదనంపై చంద్రబాబు మాట్లాడారు. జీతం కోసం ఇంగ్లిష్ నేర్పిస్తామని, జీవితం కోసం తెలుగును ముందుకు తీసుకెళ్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఇంగ్లిష్ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించడం

6లో..

## హైడ్రా మరో సంచలన నిర్ణయం

- అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై ఫోకస్
- క్రిమినల్ కేసులు పెట్టేందుకు రంగం సిద్ధం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాల అంతు చూస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటిదాకా చెరువులు, కుంటలను ఆక్రమించి

6లో..

## ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్

# సిటీగా అమరావతి

### - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజధాని అమరావతిని ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిటీగా తీర్చిదిద్దాలని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ఆయన గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గుర్తుకు వచ్చేలా అమరావతి లోగో ఉండాలని రాజధాని పేరులో ఆంగ్లంలో మొదటి అక్షరం ఏ, చివరి అక్షరం ఐ కలిసేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ లోగో రూపొందించాలని సూచించారు. 90 రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలని నిర్దేశించారు. రాజధాని ప్రాంతంలో త్వరితగతిన జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని అన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడాలన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం వంటి అంశాలపైనా సమావేశంలో ఆయన సమీక్షించారు. ‘అమరావతి దేవతల రాజధాని. అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. ఇప్పుడు రాజధాని పనులు

6లో..

## నటి జెత్వానీకి వేధింపుల కేసులో ఉన్నత స్థాయి దర్యాప్తు

### - ఏపీ ప్రభుత్వం ఆదేశం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముంబైకి చెందిన డాక్టర్, నటి కాదంబరి జెత్వానీ కేసు విషయంలో ఏపీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. మీడియా చానళ్లతో మాట్లాడుతూ ఏపీ ఐపీఎస్ అధికారులు తనను అత్యంత ఘోరంగా వేధించారని తనతో పాటు తన తల్లిదండ్రుల్ని కూడా వేధించారని 40 రోజుల పాటు నిర్బంధించి ఖాళీ పత్రాలపై సంతకం పెట్టించుకుని వదిలి పెట్టారని ఆరోపించారు. ఈ అంశం సంచలనంగా మారడంతో ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎంవోకు ఇంటలిజెన్స్ అధికారులు, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు నివేదికలు సమర్పించారు. ఆరోపణలు తీవ్రమైనవి కావడంతో ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని నిర్ణయించారు. ముంబై నటి తన భద్రత, తన

6లో..

## రాహుల్ గాంధీని నేనే వెళ్లి తీసుకొస్తా

### - చిట్ చాట్‌లో హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ రెడ్డి చేసేది చిట్ చాట్ కాదు, చీట్ ఛాట్ అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్ ఢిల్లీలో చిట్ చాట్ చేస్తూ ఓల్డ్ సిటీ విద్యుత్ బకాయిలను ఆదానీకి అప్పగిస్తామని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అదే అసెంబ్లీలో తాము అడిగితే మేమెక్కడ అన్నామని అంటున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలా కాంగ్రెస్ నేతలు అబద్ధాలను, గోబెల్స్ ను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. హరీశ్ రావు కూడా విలేకరులతో చిట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. “రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగ. వంద శాతం రుణమాఫీ చేస్తామని మోసం చేశావు. మీ

6లో..

## కోర్టు పట్ల కనీస గౌరవం లేదా.?

### - సీఎం రేవంత్‌పై సుప్రీంకోర్టు సీరియస్

- బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం వల్లే కవితకు బెయిల్ వచ్చిందన్న సీఎం
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన సుప్రీంకోర్టు
- తాము అంతరాత్మ ప్రకారమే విధులు నిర్వహిస్తామన్న కోర్టు



6లో..

## కేసీఆర్‌ను కలిసిన కవిత

- తండ్రిని చూడగానే కాళ్ల మీద పడి ఆశీర్వాదం
- కూతురిని గుండెలకు హత్తుకుని భావోద్వేగం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఐదున్నర నెలలు తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎట్టకేలకు బెయిల్ మీద విడుదలైన విషయం తెలిసిందే. అయితే ఆగస్టు 27వ తేదీన జైలు నుంచి విడుదలైన కవిత బుధవారం రోజున హైదరాబాద్‌లోని తన నివాసానికి

6లో..

## హైడ్రా కూల్చివేతలపై సీఎస్ సమావేశం

### - హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు సమగ్ర కార్యాచరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కీలక సమావేశం నిర్వహించారు. అక్రమంగా నిర్మించిన నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. నిబంధనల ప్రకారమే కూల్చివేతల విషయంలో ముందుకు వెళ్లాలని

6లో..

## ఖాకీ వదిలేసి ఖద్దర్ వేసుకో

### - రంగనాథ్‌పై ఏలేటీ ఘాటు వ్యాఖ్యలు

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి కామెంట్స్
- ఖాకీ డ్రెస్సు తీసేసి ఖద్దర్ వేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఒవైసీ నిర్మాణాలు కూల్చేసిన తర్వాతే మిగతావి కూల్చాలని డిమాండ్



6లో..

# 'హైడ్రా' పేరుతో బెదిరిస్తున్నారని ఆరోపణలు

## - సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత కొద్ది రోజులుగా తెలంగాణలో హైడ్రా పేరు మార్మోగుతోంది. చెరువులు కబ్జా చేసి అక్రమంగా భవనాలు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి హైడ్రా అధికారులు నోటీసులు జారీ చేసి కూల్చేస్తున్నారు. రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు ఎవరినీ వదలకుండా 'హైడ్రా' అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా, సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి సైతం అధికారులు నోటీసులు అందించడం సంచలనం సృష్టించింది. నగరంలో అక్రమ కట్టడాలు కూల్చేసి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా 'హైడ్రా' ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్ తెలిపారు. అయితే, హైడ్రా చర్యలపై కొందరు హర్షం వ్యక్తం చేస్తుండగా మరికొందరు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అక్రమ కట్టడాలే లక్ష్యంగా హైడ్రా తన పని తాను చేసుకుపోతోంది. కాగా, హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదులు అందాయి. కొందరు అధికారులు 'హైడ్రా' పేరు చెప్పి తమను బెదిరిస్తున్నారని బాధితులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

### - సీఎం సీరియస్ వార్నింగ్

గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేళ్ల కిందట ఫిర్యాదులను అడ్డం పెట్టుకుని కొందరు అమాయకులను టార్గెట్ చేసి డబ్బులు అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ తెలిపారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని.. కొన్నిచోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు అందాయని చెప్పారు. అలా 'హైడ్రా' పేరు చెప్పి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలా వసూళ్లకు పాల్పడే వారిపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.

### - సీఎం సోదరుడి ఇంటికి నోటీసులు

మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి తిరుపతి రెడ్డి ఇంటికి సైతం 'హైడ్రా' అధికారులు నోటీసులు అందించారు. మాధాపూర్‌లోని అమర్ కో ఆపరేటివ్ సొసైటీలో ఉంటున్న తిరుపతి రెడ్డి నివాసం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని గుర్తించిన అధికారులు నోటీసులు అంటించారు. అటు, దుర్గంచెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలు కూల్చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

### - స్పందించిన సీఎం సోదరుడు

కాగా, ఈ నోటీసులపై సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 'అమర్ సొసైటీలో ఇంటిని కొనుగోలు చేశాను.



నాకు ఇల్లు అమ్మిన యజమాని అన్ని అనుమతులతోనే ఆ ఇల్లు నిర్మించారు. అది కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని నాకు చెప్పలేదు. కానీ ఇప్పుడు నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని నోటీసులు వచ్చాయి. ఆ ఇల్లు నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయవచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతాను. బీఆర్ఎస్ వాళ్లు నన్ను లక్ష్యంగా చేసుకుని అమర్ సొసైటీ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు.' అని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

# జగన్ పత్రికపై పరువు నష్టం కేసు

## - కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ గురువారం విశాఖ కోర్టుకు హాజరయ్యారు. జగన్ పత్రికపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు అయ్యారు, విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి లోకేష్ హాజరయ్యారు. 'చినబాబు చిరుతిండి 25 లక్షలండి' పేరుతో 2019 అక్టోబర్ 22న జగన్ పత్రికలో అసత్య కథనంపై లోకేష్ న్యాయ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిని అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని నారా లోకేష్ అప్పట్లో వాదించారు. అసత్య ఆరోపణలతో తనను కించపరిచేలా కథనం రాశారంటూ జగన్ పత్రికకు నారా లోకేశ్ నోటీసులు పంపించారు. అయినా ఆ వార్తపై సవరణ ప్రచురించకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో అప్పట్లో కోర్టులో పరువునష్టం దావా దాఖలు చేశారు. సాక్షి కథనంలో రాసిన తేదీల్లో తాను విశాఖలో లేనని అయినా అక్కడి ఎయిర్ పోర్టులో తానేవో తిన్నట్లు రాశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. చాలా రోజులుగా వాయిదా పడిన ఈ కేసు మంత్రి నారా లోకేశ్ క్రాస్ ఎగ్జామినేషన్‌తో మళ్లీ మొదలైంది. కోర్టుకు హాజరైన తరువాత లోకేశ్ మీడియాతో మాట్లాడారు.

### - నేను జగన్ అంత లగ్జరీ కాదు

తాను జగన్ అంత లగ్జరీ కాదని, రుషికొండ ప్యాలెస్ కోసం ఆయన రూ.500 కోట్ల ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టారని లోకేశ్ అన్నారు. పర్యావరణ చట్టాలు ఉల్లంఘించినందుకు రూ.200 కోట్లు జరిమానా కూడా కట్టారని ఆరోపించారు. జగన్ పత్రిక ప్రచురించిన ఆర్టికల్ పై పరువునష్టం కేసు విషయంలో జగన్ పత్రికని వదిలిపెట్టేది లేదన్నారు. జగన్ పత్రిక అసత్యాలకు అడ్డుకట్ట వేయాలనే పరువు నష్టం కేసు వేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా వ్యాఖ్యలు రాయడం ఆ పత్రిక నైజం అన్నారు. మంత్రిగా ఉన్నా కూడా తాను ఎప్పుడూ ప్రభుత్వ సొమ్మును దుబారా చేయలేదన్నారు. కోర్టు కేసు కోసం విశాఖ వచ్చినా తాను ప్రభుత్వ గెస్ట్ హౌస్ ని ఉపయోగించుకోలేదన్నారు. కనీసం ప్రభుత్వ సొమ్ముతో వాటర్ బాటిల్ కొనలేదని, కాఫీ కూడా తాగనని స్పష్టం చేశారు నారా లోకేష్.

### - ప్రభుత్వ సొమ్ము సొంతానికి వాడుకున్నారు

మాజీ సీఎం జగన్ ప్రభుత్వ సొమ్ముని సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు. తన మొహం కనిపించేలా భూముల్లో హద్దురాళ్లను వేయించడానికి సిద్ధమయ్యారని, రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నారని విమర్శించారు. ఈ క్రమంలో ఆయన జగన్ పత్రిక మీడియాపై సెటైర్లు విసిరారు. జగన్ పత్రిక లోగోని పైకెత్తి చూపుతూ, బ్లూ మీడియా అన్నారు. రెడ్ బుక్ విషయంలో జగన్ పత్రిక విలేకరి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానం ఇచ్చారు. తప్పులు చేసిన అధికారుల పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయని తాను పదే పదే చెప్పానని, ఇప్పుడు కూడా అదే మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. గతంలో తాను యువగళం యాత్ర చేయకుండా జగన్ జీవో తెచ్చారని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్ యథేచ్ఛగా ఎక్కడికంటే అక్కడకు వెళ్లగలుగుతున్నారని అన్నారు. అప్పుడున్న రాజారెడ్డి రాజ్యాంగం ఇప్పుడు అమలులో లేదన్నారు.

### - కట్టుబడి ఉన్నాం

ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని, అన్నింటినీ



దశలవారీగా అమలు చేస్తామని నారా లోకేష్ అన్నారు. తల్లికి వందనం కూడా త్వరలో అమలులోకి వస్తుందన్నారు. గతంలో వెయ్యి రూపాయల పింఛను పెంచేందుకు జగన్ కు ఐదేళ్లు పట్టిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెలరోజుల్లోనే వెయ్యి రూపాయల పింఛను పెంచారని లోకేష్ అన్నారు. ఎలాంటి గందరగోళం లేదని, హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారు. తాజాగా ముంబై హీరోయిన్ వ్యవహారంలో వైసీపీ నేతల బండారం బయటపడిందని, అన్నింటినీ విచారిస్తామని లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ అక్రమాలు జరిగాయని, గత ప్రభుత్వ భూ అక్రమాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. జగన్ వైఖరి వల్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని అన్నారు. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అదానీని గతంలో ఒప్పించామని వెల్లడించారు.

# గణేష్ మండపాలకు రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

## - ఉత్సవాలపై సమీక్షలో సీఎం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గణేష్ ఉత్సవాల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో గణేష్ మండపాల ఏర్పాటు, ఊరేగింపు నిర్వహించే విషయంలో కీలక సూచనలు చేశారు. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడం కోసమే ఈ సమావేశం నిర్వహించామని సీఎం చెప్పారు. “గణేష్ నవరాత్రి ఉత్సవాలను సంబంధించి ప్రభుత్వానికి, నిర్వహకులకు మధ్య సమన్వయం ఉండాలి. నగరంలో ఎక్కడ ఉత్సవాలు నిర్వహించాలన్నా పోలీసుల అనుమతి తీసుకోవాలి. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. దరఖాస్తులను పరిశీలించి మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశిస్తున్నా. చిత్తశుద్ధి, నిబద్ధతతో ఉత్సవాలు నిర్వహించేలా జాగ్రత్త వహించండి. నిమజ్జనానికి సంబంధించి ఉత్సవ నిర్వహకుల నుంచి సహకారం అవసరం. ఏరియాల వారీగా నిమజ్జనానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ప్రతీ ఏరియాలో కోఆర్డినేషన్ కమిటీలను నియమించుకోవాలి. వీవీఐపీ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి సారించాలి. సెప్టెంబర్ 17 తెలంగాణకు చాలా కీలకమైంది. సెప్టెంబర్ 17న జరిగే రాజకీయ, రాజకీయేతర కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి. హైదరాబాద్ బ్రాండ్ ను మరింత పెంచేందుకు నిర్వాహకుల సహకారం అవసరం” అని రేవంత్ రెడ్డి సూచించారు. మిలాద్-ఉన్- నబీ ఏర్పాట్లపై కూడా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేశారు. ఈ సమీక్షకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ, ఉన్నతాధికారులు, వక్ఫ్ బోర్డు చైర్మన్, సభ్యులు, ఇతర ముస్లిం ప్రతినిధులు హాజరయ్యారు.



### - మూడు ప్రధాన అంశాలు

మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం తరపున పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకులతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు తావివ్వద్దని హెచ్చరించారు. అవుటర్ రింగు రోడ్డు పరిధిలో గతేడాది 1.50 లక్షల విగ్రహాలు ఏర్పాటు చేశారనే లెక్కలున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముందుగా మండప నిర్వహకులు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లోనో అనుమతులు తీసుకోవాలని, అలా తీసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ ఇతర ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మొత్తం విగ్రహాలను హుస్సేన్ సాగర్‌కే కాకుండా ఇతర చెరువుల్లోనూ నిమజ్జనం చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. సరూర్ నగర్‌తో పాటు పలు చెరువులు నీటితో ఉన్నాయని, ఏ ప్రాంతంలోని విగ్రహాలు ఆ ప్రాంతంలోని చెరువుల్లో నిమజ్జనం చేస్తే హుస్సేన్ సాగర్ వద్ద రద్దీ తగ్గడంతో పాటు ఆయా చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం ముందుగానే చేసే వీలుంటుందన్నారు. ఈ విషయంలో ఉత్సవ సమితి సభ్యులు, మండప నిర్వాహకులు ముందగానే సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నిమజ్జనానికి ముఖ్య అతిథులుగా ఎవరినైనా పిలిస్తే ముందుగానే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని, అలాగే వీవీఐపీలు ఎవరైనా వచ్చే అవకాశం ఉంటే ముందుగా తెలియజేస్తే పోలీసు శాఖ వారి రాకపోకలకు రూట్ క్లియరెన్స్ చేయడంతో పాటు తగిన భద్రత ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిమజ్జన ఊరేగింపు త్వరగా ప్రారంభిస్తే త్వరగా కార్యక్రమాన్ని ముగించుకోవచ్చని, ఫలితంగా భక్తులు ట్రాఫిక్, ఇతర ఇబ్బందులు బారిన పడకుండా చూసుకోవచ్చన్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నగరం పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీసులను ఆదేశించారు.

### రాజేంద్రనగర్ పోభవంతి నుంచి

# పడి తాపి మేస్త్రి మృతి

**రంగారెడ్డి** రాజేంద్రనగర్ పరిధిలో విషాదం జరిగింది. రెండంతస్తుల భవనం పై నుండి కింద పడి వ్యక్తి మృతి చెందాడు. మాణిక్యమ్మ కాలనీలో ఘటన జరిగింది. మృతుడు మహబూబ్నగర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్ద చిన్నయ్య (35) గా గుర్తించారు. మృతుడు బతుకుదెరువు కోసం వలస వచ్చి తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య తో పాటు ఇద్దరు పిల్లలతో కలిసి మాణిక్యమ్మ నగర్ లో నివసిస్తున్నాడు. భవన నిర్మాణం చేస్తుండగా కాలుజారి కిందపడి మృత్యువాత పడ్డాడు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోలకత్తా డాక్టర్ రేప్ అండ్ మర్డర్‌పై సినీ ప్రముఖుల సంఘీభావం

కోల్కత్త లో ఒక డాక్టర్ ని రేప్ చేసి హత్య చేసిన సంగతి మనందరికీ విదితమే. ఇప్పటికీ ఈ కేసు విషయం లో దేశవ్యాప్తంగా ధర్నాలు జరిగాయి. చాలా మంది మెడికోలు కూడా తమ సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యం లో తెలుగు సినీ ప్రముఖులు బాధితురాలి కుటుంబానికి సంఘీభావం తెలుపుతూ వాక్ నిర్వహించారు.తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, సెక్రెటరీ దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్, డైరక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్, నిర్మాత ఎస్ కె యెన్, జీవిత రాజశేఖర్, హీరోయిన్ కామాక్షి భాస్కరాల, అమ్మిరాజు ఈ ఈవెంట్ లో పాల్గొన్నారు.దర్శైటర్ అసోసియేషన్ సెక్రెటరీ ఏ యెన్ రాధా మాట్లాడుతూ “ఇవాళ సమాజం లో స్త్రీల పై జరగుతున్న దాడులు చూస్తుంటే, స్త్రీలకి సమాంతర గౌరవం దొరకట్లేదనిపిస్తుంది. స్త్రీ కి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది. అందుకోసం ప్రభుత్వం వైపు చూడకుండా, మన సంస్థల్లో, మన చుట్టుపక్కల, స్త్రీలని ఎలా ప్రొటెక్ట్ చేయాలో ఆలోచించుకోవాలి. కలకత్తా లో జరిగిన సంఘటన ని మా యూనియన్ తీవ్రంగా ఖండిస్తోంది” అని చెప్పారు.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, “నిజం చెప్పాలంటే, నాకు మాటలు రావట్లేదు. జరిగిన సంఘటన చూస్తుంటే చాలా బాధేస్తుంది. మనం ప్రభుత్వాన్ని బ్లేమ్ చేసే ముందు, మనం మన పిల్లల్ని ఎలా పెంచుతున్నాం అని ఆలోచించుకోవాలి. వుమెన్ ప్రొటెక్షన్ సెల్ ని అన్ని యూనియన్ల లో పెట్టాలని నిర్ణయించుకున్నాం. స్త్రీలని గౌరవించుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటాం” అన్నారు.జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ, “నేను ముప్పైయేళ్లు గా ఇండస్ట్రీలో ఉన్నాను. ఈ ఇండస్ట్రీ నాకు బాగా గౌరవం ఇచ్చింది. కానీ ఆడపిల్లల గురించి ఆలోచిస్తుంటే బాధేస్తుంది. ఎంతో మంది ఇంటి పనుల తో పాటు కుటుంబాన్ని నడపాలని ఉద్దేశ్యం తో అన్ని ఫీల్డ్ లో రాణిస్తున్నారు. మన చుట్టుపక్కల ఎవరైనా సరిగా బిహేవ్ చెయ్యట్లేదు అంటే ఆడవాళ్ళు వెంటనే పసిగట్టి ఇంట్లో వాళ్ళ తో మాట్లాడాలి. మనం మన సెక్యూరిటీ కూడా చూసుకోవాలి. ఇలాంటి ఇష్యూస్ జరుగుతున్నది అన్నప్పుడు మనకి మనం జాగ్రత్తగా ఉండాలి. ఒక తల్లి గా, కోల్కత్తా లో ఆ అమ్మాయికి జరిగింది ఆలోచిస్తుంటే బాధేస్తుంది. “ అని అన్నారు.”జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. అంత వికృతమైన మెడికల్ కాలేజీ ఈ దేశంలో లేదు. గత 10 సంవత్సరాల నుండి ఉన్న ప్రభుత్వం కూడా దాని మీద చర్యలు తీసుకోకుండా ఒక క్రైమ్ సెంటర్ ల తయారు చేసారు. ఇలాంటి వాటికీ మనం మూల్యాలు ఎక్కడినుండి వస్తున్నాయో ఆలోచించాలి. తల్లి తండ్రులు వారి పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా సమావేశాలు పెట్టడమే కాకుండా మన తెలుగు చిత్రపరిశ్రమ తరపున హీరోలు, డైరెక్టర్లు మరియు సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తి ఉన్న అందరు వ్యక్తులు ప్రధానమంత్రి కి, సిబిఐ కి మమతా బెనర్జీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పైన లేఖలు మరియు ఇమెయిల్స్ రాయాలి,” అని వీర శంకర్ అన్నారు.”ఒక యాక్టర్ గా కాకుండా ఒక డాక్టర్ గా తోటి డాక్టర్ కు జరిగిన ఈ ఘోరాన్ని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటి నరరూప రాక్షసులని ఎంత త్వరగా శిక్షిస్తే అంత మంచిది. మిగితా వారు ఇలాంటి నేరాలు చేయాలి అన్నప్పుడల్లా భయపడాలి. మా అసోసియేషన్ లో సభ్యులైన మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని 'విమెన్ సెక్యూరిటీ సెల్' స్థాపించడం జరిగింది. ప్రతి సభ్యురాలి కి ఆ సెల్ ఇమెయిల్ మరియు ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. మా మహిళలు ఆ సెల్ ని సంప్రదించి వారి ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. వారి వివరాలు గోప్యాంగా ఉంచబడుతాయి. మహిళలందరూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ని, పోలీస్ వారి షి-టీం యాప్ లను ఉపయోగించాలని మనవి చేస్తున్నాను,” అని మా ఉపాధ్యక్షులు మాదాల రవి అన్నారు.”ఇలాంటి సంఘటన లు ఉహించుకోవాలంటేనే ఒళ్ళు గగ్గురూపుడుస్తుంది. ప్రతిసారి మహిళలపై ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సమాజం కొన్ని రోజులు ఖండించి మర్చిపోతుంది. సమస్య మహిళల భద్రత కాదు. మనం మహిళలకు మరియు పురుషులకు ఒక భద్రతాయుతమైన సమాజనాన్ని నిర్మించాలి. కానీ మహిళల వస్త్రధారణ, వారి లైఫ్ స్టైల్ వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతాయి అని మనం ఆరోపించడం ఆపనంతవరకు అలంటి మెరుగైన సమాజం నిర్మించలేము. కావున మనమందరం మహిళల పై అసభ్యకర మాటలు, చర్యలు ఆపేసి మెరుగైన సమాజాన్ని నిర్మించాలి,” అని నటి కామాక్షి అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ సుప్రియ మాట్లాడుతూ, “ఈ ఈవెంట్ కి నాకు చాలా మంది సహకరించారు. జీవిత గారు, కామాక్షి గారు, దామోదర్ ప్రసాద్ గారు అందరికీ థాంక్స్ చెప్తున్నాను. నా దృష్టిలో ఇది మనం చేయగలిగిన చాలా చిన్న పని. కానీ అందరూ వచ్చినందుకు తాంక్స్” అన్నారు.

# హైడ్రా పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ అనిల్

**హైదరాబాద్** అనిల్ యాదవ్ హైడ్రా కు తన ఎంపీ లాడ్స్ నుంచి 25 లక్షల రూపాయలు కేటాయించారు. 25 లక్షలు కేటాయిస్తూ లేఖను కమిషనర్ రంగనాథ్ కు అందజేసారు.ఎంపి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోనీ చెరువులు కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ఏర్పాటు చేశారు. దానికి కమిషనర్ గా మంచి అధికారిగా పేరున్న రంగనాథ్ ను నియమించారు. హైడ్రా పని తీరు అభినందిస్తూ.. హైడ్రా కు ఎంపి లాడ్స్ నిధుల నుంచి 25 లక్షల రంగనాథ్ కు అందజేశాం. పదేళ్లు అధికారంలో అన్న కేసిఆర్ హైదరాబాద్ మహానగరం గా తీర్చి దిద్దుతం అన్నారు. కానీ హైదరాబాద్ లోని అన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయి. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేక పోయారని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి అలోచించి.. హైదరాబాద్ అద్భుతమైన నగరంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల కోసం హైడ్రా అని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇది హైదరాబాద్ అభివృద్ధి కోసం చేస్తున్నారు. అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. అటువంటి ఇబ్బందులు రావద్దు అని ఈ కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. పదేళ్ల కింద అనేక చెరువులు నిండు కుండల ఉండేది.. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరు అయిన హైడ్రా వదిలిపెట్టదు. డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. హైడ్రా ను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలని వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని అన్నారు. జిల్లాలకు హైడ్రా విస్తరించాలి. హైడ్రా కు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు.

# ఓయూలో ఉద్యోగుల నిరసన

**హైదరాబాద్** తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ డే పేరుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు తక్షణమే రెగ్యులర్ వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏ, నూతన పిఆర్ సి ని అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య కార్డులను జారీ చేయాలన్నారు. యూనివర్సిటీలలో 2001 నుంచి 2004 వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం , 2004 సెప్టెంబర్ తరువాత నియమితులైన ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ యూనివర్సిటీ సమస్యలను యూనివర్సిటీలను గాలికి వదిలేసి కనీసం 10 ఏళ్లలో ఒక్కసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించలేదని అన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి తమ సమస్యలను వినాలని కోరారు.

# ఆదర్శ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సేవలను మరింత ముందుకు తీసుకువెళ్తాం

## - స్వచ్ఛంద సోషల్ వర్కర్ ప్రెసిడెంట్ రొక్కాల నాగ బుజ్జి

**తాడేపల్లిగూడెం :** ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవలను మరింత ముందుకు తీసుకెళ్తామని సంస్థ ప్రెసిడెంట్ , స్వచ్ఛంద సోషల్ వర్కర్. రొక్కాల నాగ బుజ్జి పేర్కొన్నారు. ఈ మేరకు రొక్కాల నాగ బుజ్జి ప్రభుత్వ జిల్లా ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు అందుకోవడంపై తాడేపల్లిగూడెం ఆదర్శ్ కార్యాలయం వద్ద రొక్కాల నాగ బుజ్జి, ఆశీర్వాదం దంపతులను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగ బుజ్జి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రభుత్వం నుంచి ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు..ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆశీర్వాదం , ట్రెజరర్ గంజి సుగుణ , రాజేష్ , రవి కుమార్, జాన్ బాబు , నరేష్ , అభిషేక్ , నవ్య ప్రియ , రమేష్ , వెంకటేష్ , విక్టర్ పాల్ , సాలెం రాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు

# పకడ్బందీగా నిర్వహణ ఏర్పాట్లు

**- కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ,**

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) వచ్చేనెల 7న జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ప్రజలకు, భక్తులకు కావాల్సిన మౌలిక వసతుల గురించి జీహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ అధికారులు, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో రంగధాముని చెరువు వద్ద 7 క్రేనులను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జీహెచ్ఎంసి అధికారులు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ అధికారులు పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం ఉత్సవాలలో అన్ని విభాగాల వారు పనిచేయడం వల్ల ఎలాంటి ఆటంకాలు జరగలేదని, రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ఎలక్ట్రిసిటీ అధికారులు రంగదాముని చెరువు వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులకు భక్తులు విగ్రహాలు నిమర్జనానికి వచ్చే సమయంలో భక్తులకు వాహనాలను పార్కింగ్ చేయడం, ప్రైవేటు స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్ కావాల్సిన స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శానిటేషన్ అధికారులు ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రోజు శానిటేషన్ పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా మొదటి రోజునుండే ఆరోగ్య శాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మహేందర్, జీహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్ఓను శాలువాతో సత్కరించిన సీపీఐ కార్యదర్శి కృష్ణ




**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ లోని పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిగా కళ్యాణ్ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా బాలానగర్ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ, మనోచారి తదితరులు నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఏఎస్ఓను ఆయన తన కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువులు కుంటలను కాపాడండి

**హైడ్రా అధికారులకు వినతిపత్రం**

**బీజేపీ సీనియర్ నాయకుడు జి.రాఘవేంద్ర రెడ్డి**



**పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్)** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న చెరువులు,కుంటలను కాపాడలంటూ బీజేపీ సీనియర్ నాయకుడు జి రాఘవేంద్ర రెడ్డి హైడ్రా కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలోని రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న బొల్లారం మున్సిపాలిటీలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయని రెవిన్యూ రికార్డుల ప్రకారం గతంలో బొల్లారంలో 23 చెరువులు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య సగానికి పడిపోయాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులను కూడా కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని,ఎఫ్టీఎల్,బఫర్ జోన్ లలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరిగాయని తెలిపారు.పలువురు పారిశ్రామికవేత్తలు పరిశ్రమల కోసం అక్రమించగా, మరికొందరు బిల్డర్లు ఆక్రమించుకొని వెంచర్లు వేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా దామర చెరువు, ఎర్రకుంట(వర్రకుంట), కుడికుంట, కుమ్మరికుంట, కిష్టంకుంట, ఆసానికుంట, మాధవాని కుంట, కోమటి కుంట,రేళ్ళకుంట వంటి మరికొన్ని నీటి సముదాయలలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.ఇదే విషయంపై పలుమార్లు బొల్లారం మున్సిపల్ ,రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి వారు ఎలాంటి చర్యలు చేపట్టకపోగా ఫిర్యాదు చేసిన వారికి బెదిరింపులు కూడా వస్తున్నాయన్నారు.కాబట్టి ఇప్పటికైనా హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలను సంరక్షించి అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుతో పాటు వారి దగ్గర ఉన్న పలు వివరాలును, వార్తా పత్రికల కథనాలను వినతిపత్రంతో జతచేయడం జరిగిందని తెలిపారు.

## గ్రీవెన్స్ లో అందిన ధరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి



పోలవరం (ప్రశ్న న్యూస్ )జాయింట్ కలెక్టర్,ఐటిడిఏ ఇన్ చార్జి పివో పిధాత్రిరెడ్డి ఏలూరుఆగస్టు29గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ను కోటరామచంద్రాపురం ఐటిడిఏ కార్యాలయంలో గురువారం నిర్వహించగా గిరిజన ప్రాంతాల నుండి 285 అర్జీలు అందాయి. వీటిని సత్వరమే విచారణ చేపట్టి పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్,ఐటిడిఏ ఇన్ చార్జి పివో పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. ప్రతి నెల 4వ గురువారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గిరిజన గ్రీవెన్స్ లో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె. అద్దయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలం వంకరవారిగూడెం పంచాయితీ కి చెందిన పూనెం వెంకటేశ్వరరావు ఎటువంటి విచారణ చేయకుండా మూసివేసిన తమ భూమి బదలాయింపు కేసును ఓపెన్ చేసి గ్రామ సభ నిర్వహించి హక్కులు నిర్ధారణ ద్వారా తమ భూమిని అప్పగించమని కోరుతూ అర్జీ అందజేశారు. ధర్మగూడెం గ్రామ పంచాయితీ శివారు గ్రామమైన పాతపందువారిగూడెం గ్రామ కాపస్తులు ఊరిమధ్యలో త్రీఫేస్ కరెంట్ లైను తమ ఇండ్లపై నుండి పోవుచున్నది. కాబట్టి ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా త్రీఫేస్ లైనును ఇండ్ల పై నుంచి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అర్జీ అందజేశారు. పోలవరం మండలం కారుటూరు గ్రామ పంచాయితీకి చెందిన పార్వతి కొండపోడు భూములకు పట్టాలిచ్చి నష్టపరిహారం ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు. పోలవరం మండలం చీడూరు గ్రామ కాపురస్థులకు పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇంతవరకు రాలేదని దానిని ఇప్పించాలని అర్జీ అందజేశారు. టేకూరు గ్రామానికి చెందిన గళ్లపల్లి త్రిపురసుందరి ఇంటిస్థలం కోసం పట్టాలిచ్చారుకానీ ఇంతవరకు కొలిచి ఇది మీస్థలం అని ఇవ్వలేదని, ఇంటికి శాంక్షన్ అయిన డబ్బులు ఇప్పించవలసిందిగా అలాగే తమ ఇంటిస్థలం చూపించి ఇంటి నిర్మాణానికి డబ్బులు మంజూరు చేయవల్సిందిగా కోరుతూ అర్జీ అందించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# నిత్యావసర వస్తువులు అందజేత






మంథని ( ప్రశ్న న్యూస్) లయన్స్ క్లబ్ డైరెక్టర్ టీవి.సురేష్ బాబు జన్మదినం సందర్భంగా కల్వచర్ల గ్రామానికి చెందిన మంథని సతీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో పని చేసుకోక ఇబ్బంది పడుతున్నారు వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికి నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా సభ్యులందరికీ సహకారంతో ఒక నిరుపేద కుటుంబానికి సాయం చేయడం చాలా గొప్ప విషయమని ,సతీష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, అలాగే లయన్స్ క్లబ్ భవిష్యత్తులో సభ్యుల సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి,అబ్బు కేశవ రెడ్డి,డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,బెల్లం జ్యోతి శ్రీనివాస్,దొడ్ల శ్రీనివాస్ , కాటం సత్యం ,శివ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిమాండ్ల సాధనకై నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న తెల్ల హరికృష్ణ




కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) పంచాయితీ రాజ్, మున్సిపాల్ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతంకు పెంచాలని ఇతర బి.సి డిమాండ్ల సాధన కొరకు అఖిలా పక్ష సమావేశం లాల్ కృష్ణ ఆధ్వర్యంలో సెంట్రల్ కోర్టు హోటల్, లక్డికపుల్, హైదరాబాద్, ఆగస్టు 28వ తారీకు గురువారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ మంత్రివర్యులు వి హనుమంతరావు, మధుసూదనాచారి ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, వీరుతోపాటు గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, పృధ్వి, రమాదేవి, భద్ర, ఉదయ్, కోటేశ్వరి తదితరులు సమావేశంలో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు, వక్తలు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడుస్తున్న మన బీసీలకు గత ప్రభుత్వంలో గాని ప్రస్తుత ప్రభుత్వంలో గాని బీసీలకు న్యాయం జరగట్లేదని ఆవేదనను వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతంకు పెంచకుండా ఎలక్షన్లకు వెళ్తే ఎలక్షన్లను జరగకుండా అడ్డుకుంటామని, రాష్ట్రాన్ని అగ్నిగుణంగా మారుస్తామని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది.

## కళ్యాణ మహోత్సవంలో

# పాల్గొని ప్రత్యేక పూజలు

**- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 23వ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక హోమంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డి.కృష్ణమూర్తి, నర్రా దేవేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ఎ.రాజ సాగర్, సగర సంఘం అధ్యక్షులు డి.లోకేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.జానకి రాములు సాగర్, కోశాధికారి ఎ.రవి సాగర్, ఇందిరా నగర్ అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్, కోశాధికారి రాజుతో పాటు స్థానిక నాయకులు బంగారయ్య, రమేష్, బాలపీర్, డి.దామోదర్, మన్యం సాగర్, గోపి సాగర్, చక్రవర్తి, పరుశురాం స్థానికులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వల్లే పోలవరం ప్రాజెక్ట్ సాధ్యం



పోలవరం( ప్రశ్న న్యూస్) చంద్రబాబు వల్లే పోలవరం ప్రాజెక్ట్ సాధ్యం అన్నారు ఎంపీ పొట్టి మహేష్ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల ఏలూరు ఎంపీ పుట్టామహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని ఓ నమ్మకం వచ్చింది మన తెలుగోళ్లు చేయట్టు తిరగాలన్న అది మన చంద్రబాబు నాయుడు అలా అవుద్ది నవంబర్ నుంచి పోలవరం ప్రాజెక్టుకు పనులు ప్రారంభించి మొదటి దశ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు ఇందుకు 12 వేల కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించడం సంతోషకర విషయం రాష్ట్ర బాగుపడాలన్న పో పోలవరం పూర్తి కావాలన్నా సీఎం చంద్రబాబు వల్ల సాధ్యం అని ఎంపీ పేర్కొన్నారు

## గోపాల్ పూర్ గ్రామంలో నడి రోడ్డుపై వర్షపు నీరు

# తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామంలో నడి రోడ్డుపై వర్షపు నీరు ఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి . ఇప్పుడున్న ప్రజా పరి పాలన ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకొని ఈ నీటిని తొలగించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓట్లప్పుడు కనబడ్డ రాజకీయనాయకులు ఇప్పుడు మా బాధలు పట్టించుకునే నాధులే కరువైనారు ఇప్పటికైనా రాజకీయ నాయకులు స్పందించి మా ప్రజల కష్టాలను. బాగోగులను అర్థం చేసుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు స్కూలుకు వెళ్లే చిన్నపిల్లలు వృద్ధాప్యంలో ఉన్న ముసలివారు ఈ నీటి నుంచి ఎలా వెళ్లాలి అని బాధపడుతున్నారు ప్రజల ఇబ్బందులను గమనించాలని రాజకీయ నాయకులు వెంటనే స్పందించి ఈ నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు ఇప్పుడున్న ప్రభుత్వంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శికి ఈ గ్రామములోని రోడ్డుపై ఉన్న మురికి నీరు కంటికి కనబడటం లేదా వెంటనే స్పందించి స్పెషలాఫీసర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రజల పన్నుల రూపంలో వచ్చే డబ్బుతో జీతాలు తీసుకుంటూ ప్రజల బాగోగులను పట్టించుకోవడం మర్చిపోయినారు ఇప్పటికైనా ప్రజల కష్టాలను అర్థం చేసుకొని అధికారులపై చర్యలు తీసుకొని ఈ గ్రామంలోని రోడ్డుపై ఉన్న మురికి నీటిని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తల్లిదండ్రుల పోషణ నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని ( ప్రశ్న న్యూస్) వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల పోషణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలం పైడి చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపు రెడ్డి తన కుమారుడైన శ్రీ గడ్డం స్వామి రెడ్డి తన బాగోగులు చూసుకోవడం లేదని , శ్రీయుత రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పాటించడం లేదని, కావున గడ్డం స్వామి రెడ్డికి గతంలో బదిలీ చేసినటువంటి దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) ను రద్దు చేయుటకు దరఖాస్తును సమర్పించారు. అట్టి దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ గారి కార్యాలయములో విచారణ జరుపగా, గడ్డం స్వామి రెడ్డి పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించారని ధ్రువీకరించి , తన తండ్రి గడ్డం బాపు రెడ్డి కోరిక మేరకు, తల్లితండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 క్రమము గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి గతంలో చేసిన దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) లోని స.నెం. 139, 164/%ూ, 165ూ/2, 165దీ% విస్తీర్ణం (0.2050), (0.13), (4.12), (1.00) మొత్తం ఎ. (6.0550) గుంటల భూమిని గడ్డం స్వామి రెడ్డి గారి పేరిట నుండి రద్దు చేసి తిరిగి గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి పేరిట బదిలీ చేయుటకు నిర్ణయించామని అన్నారు.అదే విధంగా గడ్డం బాపు రెడ్డి పోషణకు ప్రతి నెలా వారి పిల్లలు స్వామి రెడ్డి సింగిరెడ్డి లత పది వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాధ్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మా జీతాలు పెంచండి

# మా జీవితాల్లో వెలుగులు నింపండి అంటున్న ఆరోగ్య మిత్రాలు




**ఏటూర్ నాగారం(ప్రశ్నన్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు జీతాలు పెంచండి మా జీవితాల్లో వెలుగులు నింపండి అని ఉమ్మడి వరంగల్, ములుగు జిల్లా ఆరోగ్య మిత్ర ల యూనియన్, లు 8వ రోజు నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ గురువారం నిరసన వ్యక్తం చేశారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్యం సాయం అందిస్తున్నది. అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు.అప్పటినుండి ఆరోగ్యశ్రీ పథకంలో ఆరోగ్య మిత్రాలే మూల స్తంభాలుగా నిలిచి ఆరోగ్యశ్రీ పథకానికి, ఇటు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టారు, రోగి అడ్మిషన్ నుండి మొదలుకొని డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లేంతవరకు మొత్తం బాధ్యత ఈ ఆరోగ్య మిత్రల దే. అనేక మంచి మంచి అవార్డులను కూడా అందుకోవడం జరిగింది. 2008 నుంచి ఏ ప్రభుత్వం కూడా ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసివేయకుండా కంటిన్యూ చేస్తూ ఉచితంగా వైద్యం అందిస్తున్నది. మూల స్తంభాలుగా ఉన్న ఆరోగ్య మిత్రల ను మాత్రం ఏ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. సెంట్రల్ గవర్నమెంట్ అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకము, మరియు స్టేట్ గవర్నమెంట్ అందిస్తున్న" రాజీవ్ ఆరోగ్య శ్రీ "పథకాన్ని కలిపి ఆయుష్మాన్ భారత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ స్కీమ్ గా పెట్టారు. ఇందులో 1672 రోగాలను చేర్చడం జరిగింది. ఇది ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్లో 10 లక్షల వరకు ట్రీట్మెంట్ ఉచితంగా అందజేయడం జరుగుతుంది. అయితే అందులో ఉన్న రోగాలకు ఉన్న ప్యాకేజీని మాత్రం గణనీయంగా పెంచుతూ వస్తున్నారు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ పెంచుతున్నారు,కానీ అందులో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాల యొక్క నెలసరి జీతం మాత్రం పెంచడం లేదు. 17 సంవత్సరా ల నుండి పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలు చాలీచాలని జీతంతో ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు, వారు వయోపరిమితి కూడా దాటిపోయి ఏ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హతలు లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది, ఇప్పుడొచ్చిన ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మే కదా మా ఆశలు నెరవేరు నెరవేరుతాయి, మా సమస్య లు నెరవేరుతాయి, మా జీవితాలు బాగుపడతాయి మాకు జీతాలు పెరుగుతాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు ఆరోగ్య మిత్రాలు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యలు నెరవేర్చి వారికి కేడర్ పెంచి వారి యొక్క జీతాలు పెంచాలని అనేక సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వానికి ఇటు నిరుపేదలకు సేవ చేసి ఎంతో మంచి పేరు తెస్తున్న ఈ ఆరోగ్య స్కీం లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలను ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సమ్మె చేస్తామని సమ్మె నోటీసు కూడా ఆరోగ్యశ్రీ సీఈఓ కు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి 20 రోజులు అవుతుంది అయినా ఎటువంటి స్పందన లేదు. ఇకనైనా అయ్యా సీఎం మా ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోని మా జీవితాల్లో వెలుగు నింపండి అని ఆరోగ్య మిత్రలు కోరుకుంటున్నారు.

డిమాండ్లు ఇవి: 1. ఆరోగ్య మిత్రలకు లీడేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌లీ క్యాడర్ కల్పించాలి.

2. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి. జీతాలు నేరుగా ట్రస్ట్ ద్వారానే చెల్లించాలి.

3. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. 4. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

5. హెల్త్ కార్డు ఇవ్వాలి.

6. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి మరణించినట్లయితే ఆ కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

7. వచ్చే పిఆర్సిలో 32000 జీతం వచ్చే విధంగా ప్రకటన చేయాలి.

ప్రభుత్వం ఆరోగ్యమిత్రాలతో చర్చలు జరిపి అనుకూలమైన నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆరోగ్య మిత్రల సమ్మె తప్పదని విన్నపం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆరోగ్య మిత్రాలు కొండా

# సెంట్రల్ ఎడిటర్స్ మీడియా క్లబ్, భవన్ ఏర్పాటుకి కృషి

## చిన్న పత్రికల సంపాదకులు కృషి చేద్దాం

- ఐకమత్యంతో కలిసికట్టుగా సెంట్రల్ ఎడిటర్స్ భవన్ కు కృషి చేద్దాం:తిరుపతి సర్కిల్ ఎడిటర్ కల్లుపల్లి సురేంద్ర రెడ్డి.
- తెలుగురాష్ట్రాల్లో సంపాదకుల కొరకు విశేష కృషి చేస్తున్న విజయసంకల్పం ప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు:దాసరి సుందరం(ఎడిటర్,సమతా భారత్ మాసపత్రిక),బాలు(ప్రజా టీవీ అధినేత).
- ఎడిటర్స్ కలసికట్టుగా ఉంటే అధికారుల చొరవతో ప్రకటనలు పొందవచ్చు:ఆలూరి గిరిధర్ సీనియర్ పాత్రికేయులు.
- ఎవ్వరికి వారే ఉంటున్న నేపథ్యంలో విజయసంకల్పం ప్రసాద్ అతి కొందరికి ఆహ్వానం పలికి తిరుపతిలో ఎడిటర్స్ మీడియా ప్రెస్ మీట్ పెట్టడం..అతిథిగా పిలవడం సంతోషకరంగా ఉంది:వజ్రం మునికృష్ణయ్య.
- మాటలు చెప్పడం కాదు..అన్నీ తానై సక్సెస్ చేసి చూపించడం విజయసంకల్పం ప్రసాద్ లోని ప్రత్యేకతలు:రఫీ(లోకం చెప్పడం తీరు), ప్రణీత్(అధినేత,పీటీవీ%డ%సినీ డైరెక్టర్).
- హక్కుల సాధనకై పోరాటాలతో కాకుండా కలయికతో సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ మరియు భవన్ కొరకు నా సహకారం ఉంటుంది:కె.సుధాకర్ ఆచారి(ఎడిటర్,తిరుపతి పవర్).
- తిరుపతి కేంద్రంగా తెలుగురాష్ట్రాలలో సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ మరియు భవన్ ఏర్పాటుకు ఎడిటర్స్ ఫ్రెండ్స్ మీట్ ను ఏర్పాటు చేసే ఆలోచన విజయసంకల్పం ప్రసాద్,నరేష్ యాదవ్ కు రావడం అభినందనీయం:నాగరాజు
- త్వరలో తిరుపతిలోనే రాష్ట్ర స్థాయి సమావేశం
- తాత్కాలిక ఎడిటర్స్ కమిటీ ఏర్పాటుకు సంపాదకులు అంగీకారం తెల్పడం సంతోషకరం:రాజా నరేష్ యాదవ్(సూర్య బెల్స్ ఎడిటర్).
- గతంలో చిత్తూరు ముత్యాల స్వరాల సంపాదకులు ఒంటరి పోరాటం చేసి జర్నలిస్టుల సంక్షేమం కొరకు కృషి చేసిన తీరు అభినందనీయమని..సీనియర్ల సూచనలు సలహాలతో అంకురార్పణ చేయనున్నాం:విజయసంకల్పం ప్రసాద్.







తిరుపతి (ప్రశ్న న్యూస్) ప్రాంతీయ చిన్నపత్రికల సంపాదకులు ఏకమై,ఐకమత్యంతో తిరుపతి అన్నమయ్య సర్కిల్ రాస్ కార్యాలయంలో జరిగిన ఎడిటర్స్ మీడియా ఫ్రెండ్స్ మీట్ సమావేశంలో పత్రికా సంపాదకులందరూ కలిసి సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ తాత్కాలిక కమిటీ సెంట్రల్ ఎడిటర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఆలూరి గిరిధర్,మునికృష్ణయ్య,నాగరాజు,గౌరవ సలహాదారులుగా కోలా లక్ష్మీపతి,కె.సుధాకర్ ఆచారి,ఎస్.కె.రఫీ,కన్వీనర్ రాజా నరేశ్ యాదవ్,కో- కన్వీనర్ కల్లుపల్లి సురేంద్రరెడ్డి,ఆర్గనైజేషన్ సెక్రెటరీ విజయసంకల్పం ప్రసాద్, జోనల్ కమిటీ సభ్యులు సునీల్ కుమార్(కర్నూలు),చెన్నకేశవ రెడ్డి(కడప),యం.బాల నరసింహులు(తిరుపతి),ప్రణీత్ (తిరుపతి), డి.సుందరం(గూడూరు),సద్దాం హుస్సేన్(కర్నూలు) సెంట్రల్ ఎడిటర్స్ మీడియా క్లబ్ తాత్కాలిక కమిటీ జోనల్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా సీనియర్ పత్రిక సంపాదకులు,పెద్దలు వజ్రం ముని క్రిష్ణయ్య,ఆలూరి గిరిధర్,సురేందర్ రెడ్డి,అక్రిడిడేషన్ కమిటీ మాజి మెంబర్ మునికృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా పత్రికల సంపాదకుల జీవితాల్లో మార్పులు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికలకు పూర్తి వివక్షకు గురవుతున్నారన్నారు. మారుతున్న మీడియా వ్యవస్థకు అనుగుణంగా చిన్న పత్రికల సంపాదకుల జీవితాల్లో మార్పులు,ప్రగతికి నోచుకోవడం లేదన్నారు.గత ప్రభుత్వ కారణంగా చిన్న పత్రికలకు అనేక వివక్షతలకు గురయ్యాయన్నారు పలువురు పత్రికా సంపాదకులు ఆవేదన చెందారని..దీంతో రాష్టంలోని ప్రతి యొక్క సంపాదకుడు నష్టపోవడం జరిగిందన్నారు. చిన్న పత్రికల గొంతు నోక్కేసి ఆ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి అక్రిడిడేషన్ రాకుండా వివిధ నిబంధనలతో మన గొంతు నోక్కేశారని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయబద్దంగా రావాల్సిన అక్రిడిడేషన్లు మొత్తం ప్రభుత్వ అనుచరుల వర్గానికి సంబంధిత అధికారులు దారాదత్తం చేయడం దురదృష్ట కరమన్నారు.ప్రశ్నించే వారిని అనేక నిబంధనలతో అడ్డుకున్నారంటూ సీనియర్ పత్రిక సంపాదకులు ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న పత్రికల సంపాదకులు మౌనం వీడి కలిసికట్టుగా ప్రభుత్వం,అధికారులకు మన విజ్ఞప్తిని తెలియజేసి తెలుగురాస్ట్రాలలో సెంట్రల్ ఎడిటర్స్ మీడియా క్లబ్ మరియు సెంట్రల్ ఎడిటర్స్ భవన్ ను ఏర్పాటు చేసుకోవాలని..మన ఉనికిని కాపాడుకోవాలని విజయసంకల్పం ప్రసాద్,రాజా నరేష్ యాదవ్, కల్లుపల్లి సురేంద్ర రెడ్డి, యువదర్శిని మునికృష్ణయ్య,ఆలూరి గిరిధర్, సుధాకర్ ఆచారి పత్రికా సంపాదకులకు పిలుపునిచ్చారు .అంతేకాకుండా మౌనం వీడకపోతే జీవితాల్లో చీకట్లు నిండుతాయన్నారు. సంపాదకీయంకు ముందున్నామని, ప్రభుత్వ ప్రోత్సాహం పూర్తిగా కరువు అవడంతో ఆర్థిక పరంగా బ్రతుకులు చితికి పోయాయని తీవ్ర బాధను వ్యక్తం చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ గా మన బ్రతుకులు సాగుతున్నాయన్నారు. ఎడిటర్స్ తో పాటు మీడియా యాజమాన్యం ప్రతి ఒక్కరు ఆలోచించి ఐకమత్యమే మహా బలంతో మన హక్కుల సాధన కోసం తదుపరి సమావేశానికి కనీసం ఒక్కొక్క పత్రికా సంపాదకుడు నలుగురి సంపాదకులకు తెలియజేసి మన అభ్యున్నత కృషికి తోడ్పాటుని అందించాలని పిలుపునిచ్చారు.సంపాదకుల జీవితాల్లో వెలుగులను నింపేందుకు ప్రయత్నాలలోనే బాగంగా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా క్లబ్ ను వెంకన్న పాదాల చెంత ప్రథమంగా తిరుపతి కేంద్రంగా ప్రారంభించి సమస్యల పరిష్కారానికి నాంది పలకాలని ఎడిటర్స్ మీడియా ఫ్రెండ్స్ మీట్ ను మన హక్కుల సాధనకై ఏర్పాటు చేశామని కార్యక్రమ నిర్వాహకులు,అథిధులు తెలిపారు.గతంలో ఎంత సరవేగంగా ఎడిటర్స్ అసోసియేషన్లు,యూనియన్లు ప్రారంభం అయ్యాయో అంతే తొందరగా నిష్క్రమించగలగామని కారణం ఏమనగా కొందరు పత్రికా సంపాదకులు ఆలోచనా ధోరణి రకరకాలుగా సంపర్కం అవుతున్న నేపథ్యంలో విశేష కృషి చేయుచున్న వారికి చివరికి నిరుత్సాహం తప్పదని దానికి ప్రత్యేక ఉదాహరణగా మీ ముత్యాల స్వరాలు మాసపత్రిక ఎడిటర్ మరియు కురుక్షేత్రం దినపత్రిక సంపాదకులైన హరిప్రసాద్ అయ్యిన నేను అలుపు సొలుపు లేని ఏక్ నిరంజన్ వలె అన్నీ తానై పత్రికా సంపాదకుల కొరకు యూనియను ముప్పై అయిదు మందితో కార్యవర్గమును ఏర్పాటు చేశానని..అంతేకాకుండా సంక్షేమ నిధిలో ప్రతి సంపాదకుడు నెలకు ఒక వేయి చొప్పున ఎడిటర్స్ సంక్షేమ నిధిలో వేయి చుండే వాళ్ళమని..తర్వాత రానూ రానూ కొందరి ఎడిటర్స్ వల్ల ఆ సంక్షేమ నిధి లో ఉన్నది ఎవ్వరిది వాళ్లు తీసుకోవడం జరిగిందని..ఎడిటర్స్ సంక్షేమము కొరకు స్వంత ఖర్చులతో తోడ్పాటుని అందించిన ముత్యాల స్వరాలు మాసపత్రిక ఎడిటర్ హరిప్రసాద్ తన మనోవేదనను తెలిపారన్నారు. ఐకమత్యం లేనిదే ఏం సాధించలేమని.. ప్రతియొక్క పత్రికా సంపాదకులు,మీడియా యాజమాన్యం సహకరించకపోతే ఎప్పటికి అందరికి చులకనగా అవుతుంటామని.. మాస, వార, పక్ష, దినపత్రికలు రెండు తెలుగురాస్ట్రాలలో లక్షల్లో ఉన్నా.. సంచలన కథనాలతో సరికొత్తగా ప్రత్యేకత చాటుకొంటున్నా మనలో ఐక్యత లేని కారణంగా పెద్ద పత్రికల వారిలా అన్ని రకాల అవకాశాలు, రాయితీలు, గుర్తింపుని పొందలేకున్నామని..

ఇంకనైనా అందరం ఒకే తాటిపై కలిస్తే దేనినైనా సాధించికోవచ్చునని, సాశించవచ్చునని ఎడిటర్స్ ఫ్రెండ్స్ మీట్ కార్య నిర్వాహకులు విజయసంకల్పం ప్రసాద్, రాజా నరేష్ యాదవ్ తమ తమ అభిప్రాయాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిటర్స్ యం. సునీల్ కుమార్, కాయం సుధాకర్ ఆచారి, వజ్రం మునికృష్ణయ్య, యువదర్శిని యం.మునికృష్ణయ్య,కె.సురేంద్ర రెడ్డి,ప్రజా టీవీ యం.బాల నర్సింహులు, దాసరి సుందరం,ఎస్.కె.రఫీ,పిటీవీ వై.ప్రణీత్ ,ఎస్.కరీం, ఎస్.సద్దాం హుస్సేన్, చెన్నకేశవ, మాయావి కోలా లక్ష్మీపతి రెడ్డి, వినియోగ వేదిక పి.రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దిశ పోలీస్ స్టేషన్లు..మహిళా పోలీస్ స్టేషన్లు

**విజయవాడ :** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో.. మహిళల కోసం ప్రత్యేకంగా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మహిళలకు సంబంధించిన సమస్యలపై ఈ పోలీస్ స్టేషన్లలో కంప్లైంట్ చేసేలా, సమస్యలను పరిష్కరించుకునేలా వీటిని అందుబాటులోకి తెచ్చారు. తాజాగా.. వాటి పేర్లను మారుస్తూ కూటమి మహిళా శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దిశ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ఏడాది జూన్ లోనే ఈ విషయాన్ని వెల్లడించారు. హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడిన అనిత.. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న దిశ పోలీస్ స్టేషన్ల పేర్లను మారుస్తామని తెలిపారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక.. మాజీ సీఎం జగన్ తీసుకున్న ఒక్కో నిర్ణయానికి, ప్రవేశపెట్టిన ఒక్క పథకానికి పేర్లు మారుస్తూ, గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన పథకాలను పునరుద్ధరిస్తున్నారు. ఇటీవలే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించారు. 2014 నుంచి 2019 వరకూ టీడీపీ హయాంలో ఏయే పథకాలున్నాయో మళ్లీ ఒక్కొక్కటిగా వాటిపేర్లనే పెడుతోంది కూటమి ప్రభుత్వం.2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. పాత ప్రభుత్వం పెట్టిన పథకాల పేర్లను ఎలా మార్చిందో.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే ఫాలో అవుతున్నట్లు కనిపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.హైదరాబాద్ శివారులో.. ఒక మెడికో పై హత్యాచారం జరిగింది. ఆ ఘటనతో దేశమంతా ఉలిక్కిపడింది. ఆ యువతి పేరును దిశగా మార్చింది తెలంగాణ సర్కార్. ఆ తర్వాతే.. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు, ఆడపిల్లలకు ఏ సమస్య వచ్చినా.. కంప్లైంట్ చేసిన గంటల్లోనే పరిష్కరించేలా దిశ చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే దీనికి కేంద్రం అబ్జెక్షన్ చెబుతూ రాగా.. అప్పటికే ఉన్న మహిళా పోలీస్ స్టేషన్లను దిశ పోలీస్ స్టేషన్లుగా మార్చింది అప్పటి ప్రభుత్వం. అయితే ఇప్పుడు దిశ పేరును తీసేసి.. మళ్లీ మహిళా పోలీస్ స్టేషన్లుగా పేరు మార్చుతూ చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంకా ఎన్ని పథకాల పేర్లు మారుతాయో చూడాలి.

# ఫోర్త్ సిటీ పేరుతో భూములు కొల్లగొడుతున్నారు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రుణమాఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబట్టారు. రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని పేర్కొన్నారు. రుణమాఫీ చేయని పెద్ద గజదొంగ రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. దేవుళ్లని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డిద పేర్కొన్నారు. రుణమాఫీ ఇంకా కానేలేదని మంత్రులు చెబుతుండగా.. రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీకి వెళ్లి రైతులందరికీ రుణమాఫీ చేశామని రాహుల్ గాంధీకి చెబుతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే తాను ఆహ్వానించి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గానికి తీసుకెళ్లి రుణమాఫీ అందరికి జరగలేదని నిరూపిస్తానని సవాల్ చేశారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలని తాను సవాల్ చేసినట్టు మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ, ఇంకా రైతులందరికీ రుణమాఫీ కాలేదని, వాస్తవం ఇలా ఉండగా రేవంత్ రెడ్డి మాత్రం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షపాత పార్టీ అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని వివరించారు. రైతుల పక్షాన నిలిచిన పార్టీ తమదేనని, రైతులు ఢిల్లీలో ధర్నా చేసినప్పుడూ తమ పార్టీ బాసటగా నిలిచిందని గుర్తు చేశారు.ఇక హైడ్రా గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతల సర్కారు అని హరీశ్ రావు విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి ప్రజల విశ్వాసాన్ని కూల్చివేసిన చరిత్ర రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. బుద్ధ భవన్ ఆఫీస్ హుస్సేన్ సాగర్ నాలా కింద ఉన్నదని, మరి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుద్ధ భవన్‌ను ఎందుకు కూలగొట్టడం లేదని ప్రశ్నించారు. ముందు బుద్ధ భవన్ కూల్చి మిగిలిన వాటిని కూల్చాలని, మరి ఐ మాక్స్, లుంబిని పార్క్, బోట్స్ క్లబ్‌ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ముందు వాటిని కూల్చకుండా తమ పార్టీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆఫీసు కూలగొడతామనడం సరికాదని అభిప్రాయపడ్డారు.వాల్మీకీ స్కామ్ జరిగిందని హరీశ్ రావు పేర్కొంటూ.. కర్ణాటక ప్రభుత్వ ఖజానా నుంచి నేరుగా గోల్డ్ షాపులకు, కార్ల అకౌంట్స్‌కు డబ్బులు వెళ్లాయని తెలిపారు. 9 కంపెనీలకు డబ్బులు వచ్చినట్టు అన్ని చూపించామని, వాల్మీకి స్కామ్‌ను ఇంత వరకు ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఖండించలేదని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయని, అందుకే బీజేపీ కూడా నోరెత్తడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే వాల్మీకి స్కామ్‌లో ఈడీ విచారణ చేపట్టాలని, ఈ స్కామ్‌లో రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

తెలంగాణలోనూ పెద్ద ఎత్తున కుంభకోణాలు జరుగుతున్నాయని, సివిల్ సప్లయ్‌లో కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు.ఇక రేవంత్ రెడ్డి కొత్తగా నాలుగో సిటీ అని పాట పాడుతున్నారని, ఈ పేరు మీద ప్రభుత్వ భూములు కొల్లగొట్టే పనిలో ఉన్నారని హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కందుకూరు గ్రామంలో 385 ఎకరాలు, తుక్కుగూడలో 25 ఎకరాల భూమిని కొల్లగొడుతున్నారన్నారు. ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వ పెద్దలుగా చెలామణి అవుతున్న సీఎం రేవంత్ రెడ్డి తమ్ముళ్ల పీఏల పేరు మీద భూములు చెలామణి అవుతున్నాయని ఆరోపించారు. త్వరలోనే అన్ని వివరాలను తాను బట్టబయలు చేయబోతున్నట్టు తెలిపారు.

# వైసీపీ రాజ్యసభ సభ్యుల జంపింగ్ ముహూర్తం ఖరారు ?

వైసీపీకి ఉన్న పదకొండు మంది రాజ్యసభ్యుల్లో కనీసం ఆరేడుగురు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు రెడీ అయ్యారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దానికి ఇప్పుడు ముహూర్తం ఖరారయిందని చెబుతున్నారు. జగన్ విదేశీ పర్యటనకు వెళ్లబోతున్నారు. కుమార్తె పుట్టిన రోజుకని ఆయన కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. ఏకంగా ఇరవై ఐదు రోజుల పాటు ఆయన లండన్ లో గడపనున్నారు. ఆయన విదేశీ పర్యటనకు వెళ్లిన తర్వాత ఇక్కడ రాజ్యసభ సభ్యులు కండువాలు మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.. ఆరేడుగురు సభ్యులు రాజీనామా చేస్తారని అంటున్నారు. మోపిదేవి ఇప్పటికే చంద్రబాబుతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. మరికొంత మంది కూడా చర్చలు పూర్తయ్యాయని అంటున్నారు. వారు టీడీపీలో చేరిన తర్వాత రాజీనామా లు చేస్తారని.. ఉపఎన్నికలు వస్తే.. వారికి కాకుండా ఇతరులకు చాన్స్ ఇస్తారు. రాజ్యసభ సభ్యునిగా ఉండటం ఇష్టం లేని కొంత మంది అదే పని చేయబోతున్నారు. మరికొంత మందికి రాజ్యసభ సీట్లే ఖరారు చేయనున్నారని అంటున్నారు. అందరూ టీడీపీలోనే కాకుండా? బీజేపీలోనూ చేరే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మొత్తంగా జగన్ విదేశీ పర్యటనకు వెళ్లిన తర్వాత.. వైసీపీలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి.?

# రైఫిల్ షూటింగ్‌లో కాకినాడకు గుర్తింపు తేవాలి

కాకినాడకు జాతీయస్థాయిలో రైఫిల్ షూటింగ్ లో గుర్తింపు తీసుకురావాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీన పేర్కొన్నారు స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆద్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో రైఫిల్ షూటింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీన అన్నారు .

గురువారం కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేసిన రైఫిల్ షూటింగ్ ను కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీన, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి శ్రీనివాస్, రైఫిల్ షూటింగ్ కోచ్ ఆలీషా షరీఫ్ తదితరులు ఈ సందర్భంగా కోచ్ ఆలీషా షరీఫ్ మాట్లాడుతూఎంతో ఏకాగ్రత ఓర్పు అవసరమైన క్రీడ రైఫిల్ షూటింగ్ అని పేర్కొన్నారు .క్రీడకు మన రాష్ట్రంలో ఆదరణ అంతంత మాత్రమే అని, అయితే కాకినాడ లోని రైతులు షూటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కోచ్ లు పాల్గొన్నారు.?

# కాంగ్రెస్ పార్టీ మహిళ సంఘాలు ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలంటూ నిసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాలలో వెనుకబడి ఉన్నారని దేశంలోని రాష్ట్రాలలో మహిళలపై అనేకదాడులు అత్యాచారాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు, మహిళలపై దాడులు అత్యాచారాలు చేస్తున్న దుండగులకు కఠిన శిక్షలు విధించాలన్నారు.

మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాలని అనేకసార్లు ఆందోళనలు చేపట్టిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎందుకు కల్పించలేదని ప్రశ్నిస్తున్నారు, ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఇచ్చే విధంగా ప్రణాళికలు రచించాలన్నారు, రిజర్వేషన్లు లో ఓబిసి మహిళలను చేర్చాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకపోతే ఢిల్లీలోని రామలీల మైదానంలో లక్ష మందితో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

# బ్రాండ్ ఇమేజ్ కోసమే రేవంత్ హైడ్రా.?

జన్వాడ ఫాం హౌస్ కూల్చివేతకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మరో వైపు పొంగులేటి, కేవీపీ, మధుయాష్కీ, పట్నం మహేందర్ రెడ్డిలకు ఉన్న ఫాం హౌస్ లు బఫర్ జోన్లోనే ఉన్నాయని వాటిని కూల్చాలని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి అధికారులు నోటీసులు పంపారు. దుర్గం చెరువు ఎఫ్. టీ.ఎల్ జోన్లో తిరుపతిరెడ్డికి చెందిన కట్టడాలు ఉన్నాయని 30 రోజుల్లో వాటిని కూల్చివేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎం.ఐ.ఎం అన్ని పార్టీలకు హైడ్రా సెగ తగలింది. ఇది చివరకు ఎటు దారి తీస్తుందా అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

### హైడ్రా రాజకీయాస్త్రమా.?

రాజకీయ నాయకులు ఏం చేసినా అందులో రాజకీయాలే ఉంటాయి. ఇది స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ఓ మీడియా ఇంటర్వ్యూలో చెప్పిన మాట. హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణ, పర్యావరణం వంటి అంశాలు ఉన్నప్పటికీ రాజకీయ ప్రయోజనాలు లేకుండా ఎవరూ ఏ పని చేయరన్నది రాజకీయాలు ఏ మాత్రం తెలిసినా అవగతం అయ్యే విషయం. హైడ్రా పేరుతో జరుగుతున్న చర్చ గత కొద్ది రోజులుగా ప్రజల్లో బాగా నానుతుంది. అయితే ఈ ప్రయోగం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఏం ఉన్నాయని ఆలోచిద్దాం.

### సీఎంగా రేవంత్ రెడ్డి ఓ బ్రాండ్ గా మిగలాలనుకుంటున్నారా.?

గత రాజకీయాలు, సమకాలీన రాజకీయాలను పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో కొద్ది మంది పేరే ప్రజల్లో నానుతుంది.

### ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్

ప్రజాభిమానం మిన్నగా ఉన్న ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ పేరు ను తెలుగు ప్రజలంతా తలచుకుంటారు. సినిమా హీరోగా అనే ఇమేజ్ మాత్రమే కాకుండా డైనమిక్ సీఎంగా పేరు తెచ్చుకున్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్థి హక్కు , జనతా వస్త్రాలు, పటేల్ పట్వారీ వ్యవస్థల రద్దు వంటి పథకాలతో సంక్షేమానికి చిరునామాగా ఎన్టీఆర్ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇప్పటికీ తెలుగు ప్రజలు “అన్న ఎన్టీఆర్” అని తమ హృదయాల్లో ఆయన పేరు భద్రపరుచుకున్నారు.

### పాలనా దక్షుడిగా చంద్రబాబు

ఆ తర్వాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పని రాక్షసుడిగా, గొప్ప అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపు పొందారు. సైబరాబాద్ నిర్మాణం వెనుక ఆయన కృషి పేరు తెచ్చిపెట్టింది. పాలన విషయాల్లో చాలా మార్పులు తెచ్చిన వ్యక్తి గా పాలనా దక్షుడిగా చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ సంపాదించుకున్నారు.

### లీడర్ గా వైఎస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రస్తానం పేరుతో 1470 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అనంతరం ప్రజల ముఖ్యమంత్రిగా వైఎస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పేదలకు ఆరోగ్య శ్రీ ద్వారా కార్పోరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చి ప్రాణదాతగా పేరు తెచ్చుకున్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులకు ఆపద్బాంధవుడు అయ్యారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాలతో అన్ని వర్గాల నేతగా వైఎస్ గుర్తింపు తెచ్చుకున్నారు. అంతే కాదు రాజన్న అని వచ్చే వారికి అన్నగాఆదుకుంటాడన్న ఇమేజ్ వై.ఎస్ స్వతంతం. టోటల్ గా చెప్పాలంటే ఓ లీడర్ గా వై.ఎస్ ను అందరు అభిమానిస్తారు.

### తెలంగాణ సాధకుడిగా కేసీఆర్

తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత తెలంగాణ అంటే కేసీఆర్. కేసీఆర్ అంటే తెలంగాణ అన్న ఇమేజ్ ను కేసీఆర్ సంపాదించుకున్నారు. అంతే కాకుండా రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టి తనకంటూ ఓ బ్రాండ్ ఇమేజ్ సృష్టించుకున్నారు కేసీఆర్. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పాత్ర ఎవరూ.. మరిచిపోలేనిది

### రేవంత్ రెడ్డి బ్రాండ్ ఇమేజ్ ఏంటి.?

తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి ఇప్పటికే ఓ ఇమేజ్ సృష్టించుకున్నారు. దూకుడు రాజకీయాలు, స్పష్టంగా, సరళంగా, సూటిగా మాట్లాడే వాక్పటిమ రేవంత్ స్వంతం. ఏలాంటి సమస్య వచ్చినా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లే తత్వం రేవంత్ ది అని ఆయన సన్నిహితులు చెబుతారు. పార్టీ అధ్యక్షుడిగా పాస్ మార్కులు సాధించిన రేవంత్ రెడ్డి , ఇప్పటికే బ్రాండ్ ఇమేజ్ సంపాదించుకున్న సీఎంల సరసన చేరాలంటే పాలనలో తనకంటూ ఓ సరళిని ఏర్పాటు చేసుకోవాల్సిందే. అందులో భాగంగానే ఈ హైడ్రా అస్త్ర ప్రయోగం చేశారా అన్న చర్చ సాగుతోంది.హైదరాబాద్ నగరంలో చెరువు భూముల్లో అక్రమంగా నిర్మించుకున్న కట్టడాల్లో దాదాపు 95 శాతం బడా బాబులవే. వాటిని కూల్చడాన్ని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు మద్ధతు తెలపడం చూస్తున్నాం. ఇలా పెద్దలను దెబ్బ కొట్టడం ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల ముఖ్యమంత్రిగా ఇమేజ్ సంపాదించుకుంటున్నారా అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తన కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, మంత్రులు, స్వపక్ష, విపక్ష తేడా లేకుండా అక్రమ కట్టడాలు కూల్చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం కూడా సీఎంకు నిష్పాక్షికత కలిగిన డైనమిక్ సీఎంగా ఇమేజ్ సాధించుకునే లక్ష్యంలో భాగమేనా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. భవిష్యత్తులో చరిత్రను పరికిస్తే ముఖ్యమంత్రుల్లో తనకంటూ ఓ పేజీ ఉండాలని రేవంత్ కోరుకుంటున్నారా అందుకే ఇంటా,బయట పెద్ద ఎత్తున హైడ్రా చర్యలపై విమర్శలు వస్తున్నా లెక్క చేయకుండా, ఇలాంటి సాహసోపేతమైన చర్యలకు సిద్దపడ్డారా అన్నది కూడా ఆలోచించాల్సి ఉంది. ఏది ఏమైనా రాజకీయ నేతల మౌనం వెనుక, వారు చేసే ప్రకటనల వెనకు, వారు చేసే చర్యల వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండటం సామాన్యమైన విషయం. ఇది కూడా ఆ కోవలేకి రాదని చెప్పలేం. కారణమేదైనా హైదరాబాద్ నగరంలోని చెరువుల పరిరక్షణకు రేవంత్ నడుం కట్టడం మాత్రం నగరవాసుల నుండి మంచి స్పందన రావడం అందరూ గమనించాల్సిన అంశం.

## దూరవిద్య ద్వారా విద్యార్థులకు
# మెరుగైన విద్య

**- డిగ్రీలో ప్రవేశానికి ఈ నెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలి**

**పెద్దపల్లి** దూరవిద్యా కేంద్రాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు లెర్నర్ సపోర్ట్ సెంటర్ పెద్దపల్లి ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య, కోఆర్డినేటర్ మొహమ్మద్ అబ్దుల్ షకూర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనవని అన్నారు. ఆగస్టు 31వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఛాయిస్ బేస్ క్రెడిట్ సిస్టం ప్రకారం విద్యార్థులకు విద్య అందిస్తున్నామన్నారు. స్కిల్ సంబంధిత కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు జూమ్ యాప్, యూట్యూబ్ ద్వార తరగతులు నిర్వహిస్తున్నట్లు వివ్రించారు. పోటీ పరీక్షలకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సర్టిఫికెట్లు చెల్లుబాటు అవుతాయని, సదవకాశాన్ని పెద్దపల్లి పరిసర ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణులు, ప్రయివేటు ఉద్యోగులు, ప్రమోషన్ల అర్హత సాధించుటకు ప్రభుత్వ ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ట్యూషన్ ఫీజు చెల్లించుటకు ఈ నెల 31 చివరితేదీగా పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో గానీ, 73829 29654 నంబర్ ను సంప్రదించవలసిందిగా సూచించారు.

## డ్యూటీ సమయంలో
# ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు

**పెద్దపల్లి** డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామ ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు.

ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఎన్నికల
# రెండో విడత నోటిఫికేషన్ జారీ

మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 74 జనరల్, ఏడు ఎస్సీ, తొమ్మిది ఎస్టీ అభ్యర్థులకు రిజర్వ్డ్ స్థానాలు. మొత్తం 87,09,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 44,46,000 వేల మంది పురుషులు, 42, 62,000 మంది మహిళలు ఉన్నారు. 3.71 లక్షల మంది మొదటి సారిగా ఓటు వేయనున్నారు. ఈ ఎన్నికల రెండో విడత నోటిఫికేషన్ను కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసింది. సెప్టెంబర్ 25వ తేదీన 26 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి చివరి గడువు .. 5వ తేదీ. 6వ తేదీన స్క్రూటినీ ఉంటుంది. దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడానికి 9వ తేదీ వరకు గడువు ఉంటుంది. రెండో విడతలో కంగన్ (ఎస్టీ), గందర్‌బాల్, హ్రజత్‌బాల్, ఖన్యార్, హబ్బకదల్, లాల్ చౌక్, ఛానాపొరా, జడీబల్, ఈద్గా, సెంట్రల్ షల్టెంగ్, బుద్గాం, బీరా, ఖాన్ సాహిబ, ఛాహర్-ఇ-షరీఫ్, చదూర, గులాబ్ గఢ్ (ఎస్టీ), రియాసీ, శ్రీమాతా వైష్ణో దేవి, కాలాకోటె-సుందర్బనీ, నౌషేరా, రాజౌరీ (ఎస్టీ), బుధాల్ (ఎస్టీ), థన్నా మండీ (ఎస్టీ), సురాన్‌కోట్ (ఎస్టీ), పూంఛ్ హవేలీ మెంధార్ స్థానాల్లో పోలింగ్ ఉంటుంది.

# ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా అమరావతి

వేగవంతం కావాలి. పనుల విషయంలో ఎక్కడా రాజీ వద్దు.’ అని సీఎం అధికారులకు సూచించారు.

### హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టుపైనా..

అటు, హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టుపైనా సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాజధాని ప్రాంతంలో నివాసం ఉండాలని కోరుకునే వారి కోసం 14 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును రూపొందించామని.. అయితే, 2019లో వైసీపీ హయాంలో దీనికి గ్రహణం పట్టిందన్నారు. ఈ ప్లాట్లన్నీ అప్పట్లో ఒక్క గంటలోనే అమ్ముడుపోయాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వ చర్యలతో కొనుగోలుదారులు వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. గత ప్రభుత్వ చర్యల కారణంగా వచ్చిన నష్టాన్ని పూడ్చేలా విధానాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనుల కోసం 190 ప్రొక్లెయిన్లు వినియోగిస్తున్నామని.. 60 శాతం పనులు పూర్తైనట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు, విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు ప్రాజెక్టు పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సీఎంకు వివరించారు. అటు, విజయవాడలోనూ రూ.11 వేల కోట్లతో 38 కి.మీ మేర చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్ట్ పనులను సైతం వేగవంతం చేయాలని సీఎం నిర్దేశించారు.

### అమరావతి రైతులకు గుడ్ న్యూస్

సెప్టెంబర్ 15లోగా అమరావతి రైతులకు వార్షిక కౌలు చెల్లిస్తామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని అమరావతిపై సీఎం సమీక్ష అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. అమరావతిలో ఇంకా 3,550 ఎకరాలు సేకరించాల్సి ఉందని అన్నారు. ‘హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు సీఎం క్లియరెన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.900 కోట్లు కావాలి. విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల పూర్తికి సీఎం ఆదేశాలిచ్చారు. ట్రాఫిక్ సమస్యలు తగ్గాలంటే మెట్రోల వల్లే సాధ్యం.’ అని మంత్రి పేర్కొన్నారు.

# హైడ్రా మరో సంచలన నిర్ణయం

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధుల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను నేలమట్టం చేసిన హైడ్రా ఇప్పుడు ఆ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా ఫోకస్ చేసింది. నిషేధిత ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు రెడీ అయింది. దీనికి సంబంధించి ఇప్పటికే ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్సు చేసింది. హెచ్ఎండీఏలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారుల లిస్టును కూడా రెడీ చేయిస్తున్నట్టు తెలిసింది. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారే కాక, వారికి అనుమతులు ఇచ్చి నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులకు కూడా హైడ్రా దెబ్బ తగిలింది. చెరువులను ఆక్రమించి చేపట్టిన భవంతులపై హైడ్రా పెద్దఎత్తున కూల్చివేయిస్తున్నందున. ఆ కూల్చివేతలు చేపట్టిన ప్రాంతాల్లో నాటి నుంచి విధులు నిర్వహించిన సంబంధిత అధికారుల జాబితాను రెడీ చేయిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 18 ప్రాంతాల్లో చిన్నవి, పెద్దవి కలిపి సుమారు 200కి పైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు తెలిసింది. ఆయా ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారుల అక్రమాల పాత్రపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## జీతం కోసం ఇంగ్లీష్, జీవితం కోసం తెలుగును నేర్పిస్తాం

పొరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఇంగ్లిషే జీవితం అన్న విధంగా నడుచుకుందని, భాష అనేది కమ్యూనికేషన్ కోసం మాత్రమేనని, మాతృభాషలోనే జ్ఞానం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మన మాతృ భాష అయిన తెలుగును ఎట్టి పరిస్థితుల్లో పరిరక్షిస్తామని ఆయన వాగ్దానం చేశారు. అమెరికా లాంటి దేశంలో తెలుగు 11వ భాషగా ఉందని చంద్రబాబు ప్రస్తావించారు. ఇక్కడ ఉన్నవారు కూచిపూడి నాట్యాన్ని మరిచారని, అయితే అమెరికాలో ఉన్నవారు మాత్రం మరిచిపోలేదని అన్నారు. కూచిపూడి నృత్యానికి దేశవ్యాప్తంగా ఆదరణ ఉండేలా తీర్చిదిద్దామని, భాషను మరచిపోతే జాతి కనుమరుగైపోతుందని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు భాషను గౌరవించుకునేందుకు ప్రతి ఏడాది గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని చంద్రబాబు ప్రస్తావించారు. భాష లేకపోతే మన మనుగడే ఉండదని, తెలుగు సంస్కృతికి, సాంప్రదాయాలకు మూలం భాష అని అన్నారు. తెలుగు భాష విధ్వంసం కాకుండా అందరూ కృషి చేయాలని సూచించారు. ఇక పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాటం చేశారని, ఎన్టీ రామారావు తెలుగువారి ఆత్మగౌరాన్ని దేశం నలుమూలల చాటి చెప్పారని చంద్రబాబు కొనియాడారు.

## నటి జెత్వానీకి వేధింపుల కేసులో ఉన్నత స్థాయి దర్యాప్తు

కుటుంబ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా ఆమె వద్ద నుంచి ఆన్ లైన్ లో పిర్యాదు తీసుకుని దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆ కేసులో ఆ నటి కుటుంబాన్ని అరెస్టు చేయడానికి ముంబైకి వెళ్లిన బృందం మొత్తాన్ని ఓ సారి పిలిపించి మాట్లాడారు. అప్పటి కమిషనర్ కాంతిరాణా టాటా, డీసీపీగా ఉన్న విశాల్ గున్ని మినహా ఇతరుల్ని ప్రశ్నించి అసలు జత్వానీ కుటుంబాన్ని తీసుకు వచ్చింది, ఎక్కడ ఉంచారు ఎలా వేధించారన్న వివరాలు సేకరించినట్లుగా తెలుస్తోంది.

కృష్ణాజిల్లా వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ తమను రూ. ఐదు లక్షలకు కాదంబరి జెత్వానీ మోసం చేసిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విమానాల్లో ముంబైకి వెళ్లి ఆ కుటుంబాన్ని పోలీసులు తీసుకు వచ్చినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ఇలా వేరే రాష్ట్రాలకు వెళ్లి ఓ సినీ నటిని చీటింగ్ కేసులో అరెస్టు చేస్తే ప్రెస్ మీట్ పెట్టి చెప్పేవారు. అయితే కాదంబరి జెత్వానీ కటుంబాన్ని తీసుకు వచ్చి నలబై రోజులు విజయవాడలో ఉంచినా సరే మీడియాకు సమాచారం ఇవ్వలేదు. పూర్తిగా అంతర్గతంగా ఉంచారు.

అదే సమయంలో బెయిల్ కూడా పోలీసులు ఇప్పించి ముంబైకి పంపినట్లుగా తెలుస్తోంది. అప్పటికే సెటిల్మెంట్ పై సంతకాలు పెట్టించుకున్నారని అంటున్నారు. కాదంబరి జత్వానీని వేధిచిన ఘటనలో ప్రధానంగా ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కాంతిరాణా టాటాతో పాటు విశాల్ గున్నీ పేర్లు వినిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో వీరు చట్టాలను పట్టించుకోకుండా వైసీపీ రాజకీయ శత్రువుల్ని వేధించడానికే పరిమితయ్యారన్న తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగా వీరికి పోస్టింగ్ కూడా దక్కలేదు. రోజూ డీజీపీ ఆఫీసుకు వచ్చి సంతకాలు పెట్టి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చినా ఆ పని కూడా చేయడం లేదు. ఇప్పుడు ఈ కేసులో అసలేం జరిగిందో ఉన్నత స్థాయి దర్యాప్తులో తేలనుంది. ఐపీఎస్ అధికారులు తప్పు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# కేసీఆర్‌ను కలిసిన కవిత

చేరుకున్నారు. కాగా గురువారం ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ఉన్న తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆమెనే స్వయంగా వెళ్లి కలిశారు. ఐదున్నర నెలల తర్వాత తన తండ్రిని చూసిన కవిత నేరుగా వెళ్లి కాళ్ల మీద పడి ఆశీర్వాదం తీసుకున్నారు.

కాళ్లు మొక్కుతున్న కూతురిని పైకి లేపి.. ప్రేమగా గుండెలకు హత్తుకుని కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆ తర్వాత తండ్రి చేతిని తీసుకుని ఆప్యాయంగా కవిత ముద్దు పెట్టుకున్నారు. అయితే 10 రోజుల పాటు తండ్రితోనే ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కవిత ఉండనున్నట్టు తెలుస్తోంది. ఈ పది రోజుల పాటు తనను కలిసేందుకు ఎవరూ రావొద్దని కవిత విజ్ఞప్తి కూడా చేశారు.

# రాహుల్ గాంధీని నేనే వెళ్లి తీసుకొస్తా

మంత్రులు, ఎమ్మెల్యేలు రుణమాఫీ జరగలేదని అంటున్నారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారులపై పేపర్లు విసిరేశారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని తుమ్మల చెప్పారు. ఆగస్టు 15 లోగా ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారు. నేను విసిరిన ఛాలెంజ్ అదే.

### రాహుల్ గాంధీని నేను తీసుకొస్తా

ఢిల్లీలో రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు హైదరాబాద్ వస్తారో చెప్పాలి. నేను ఎయిర్ పోర్టుకు వెళ్లి రాహుల్ గాంధీని రిసీవ్ చేసుకుని సీఎం స్వంత గ్రామానికి రుణమాఫీ అయిందో లేదో చెప్పడానికి తీసుకువెళ్తా. వ్యవసాయ శాఖా మంత్రి చెప్పినట్లు 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. కేసీఆర్ ఆనవాళ్ళపై రేవంత్ రెడ్డి నిలబడ్డారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరం. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా? సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచింది. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా? ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోంది. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడతాను. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9 లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారు. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895 లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారు. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పి.ఏ ల పేరు మీద భూములు కొంటున్నారు.

### రేవంత్ వల్లనే డీకే అరుణ గెలుపు

రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డి.కె.అరుణను గెలిపించారు. మోడీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారు. హైడ్రా విషయంలో అందరికీ ఒకటే రూల్ ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి,గుత్తా అమిత్ రెడ్డిని రేవంత్ రెడ్డి సస్పెండ్ చేయాలి. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి స్థానికసంస్థల ఎన్నికలు జరపాలి. రాహుల్ గాంధీ ఆదానీ వద్దు అంటే రేవంత్ రెడ్డి అదానీ కావాలని అంటున్నారు. రుణమాఫీపై మేం రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు?” అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# కోర్టు పట్ల కనీస గౌరవం లేదా.?

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలోనే అత్యున్నత న్యాయస్థానంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఒక రాజ్యాంగ కార్యకర్త అయి ఉండి ఆ విధంగా మాట్లాడుతున్నారని ధర్మాసనం అభిప్రాయపడింది. ఎవరేం విమర్శించినా పట్టించుకోబోమని, తాము మాత్రం తమ మనస్సాక్షి ప్రకారం విధులు నిర్వహిస్తామని ధర్మాసనం వెల్లడించింది. రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి తాము బెయిల్ ఇవ్వడం లేదా ఏవైనా ఉత్తర్వులు జారీ చేస్తున్నామా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పై జైలు నుంచి విడుదల కావడంపై స్పందించారు. ఈమెకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, కవిత విడుదలపై రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును విమర్శించేలా మాట్లాడారు. దీంతో సుప్రీంకోర్టు గురువారం ఓటుకు నోటు కేసు పిటిషన్ విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటుకు నోటు కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఆ పిటిషన్ దాఖలైంది. జస్టిస్ గవాయి దీనిపై స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి కవిత బెయిల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను తప్పు బట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి సుప్రీంకోర్టు పట్ల కనీస గౌరవంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు కాబట్టి ఓటుకు నోటు కేసు బదిలీని పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా అని జస్టిస్ గవాయి ప్రశ్నించారు. రేవంత్ తరపున అడ్వొకేట్లుగా ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూత్రా ఉండగా మరోసారి ఇలా జరగబోదని వారు సుప్రీంకోర్టు ధర్మాసనానికి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఓటుకు నోటు కేసు పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది.

# ఖాకీ వదిలేసి ఖద్దర్ వేసుకో

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఏలేటి హైడ్రా కమిషనర్ రంగానాథ్ వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుబట్టారు. రంగనాథ్ మీడియా ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా లేక ఓ అజెండాతో పని చేస్తున్నారా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వెంకట్రామి రెడ్డికి కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చినట్లు ఇప్పుడు రంగనాథ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా టార్గెట్ ఇచ్చారా అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటుగా ప్రశ్నించారు. రంగనాథ్ పోలీస్ అధికారి అనుకుంటున్నారా లేక రాజకీయ నాయకుడు అనుకుంటున్నారా అంటూ ఏలేటి ప్రశ్నించారు. తనను విమర్శించే ముందు ఆలోచించాల్సిందని అభిప్రాయపడ్డారు. ప్రజాసేవపై మోజు ఉంటే ఖాకీ వదిలేసి ఖద్దర్ వేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేరుతో వసూళ్లు జరుగుతున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారని గుర్తు చేశారు. దీనిని బట్టి హైడ్రా ఎలా నడుస్తుందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.సల్కం చెరువులోని ఒవైసీ భవనాల కూల్చివేతల విషయంలో విద్యార్థుల భవిష్యత్తు అంటూ రంగనాథ్ నీతులు చెబుతున్నారని మరి కేఎల్ఆర్ ఇనిస్టిట్యూషన్స్, పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన విద్యాసంస్థలకు అలాంటివేమీ వర్తించవా అంటూ నిలదీశారు. ఒవైసీ భవనాల కూల్చివేతకు విద్యార్థులు, విద్యా సంవత్సరం అడ్డు వచ్చాయని చెబుతోన్న రంగనాథ్ ఇతర సంస్థల విషయంలో ఆ ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు. 365 రోజులు ఒవైసీ విద్యాసంస్థలు రన్ అవుతుంటే మీకు కూల్చేందుకు సమయం ఎలా చిక్కుతుందో చెప్పాలని నిలదీశారు. అలాంటప్పుడు ఎన్ కన్వెన్షన్ కూల్చివేత సమయంలో అడ్వాన్స్ ఇచ్చిన వారి పరిస్థితి ఏమిటో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం కూల్చాలనుకున్న నిర్మాణాలను వెంటనే కూల్చేస్తున్నారని కానీ ప్రభుత్వ పెద్దల మిత్రుల కట్టడాలు కూల్చేందుకు మాత్రం సాకులు చెబుతున్నారని ఆరోపించారు. అక్బరుద్దీన్ ఒవైసీని ఉపముఖ్యమంత్రిగా చేస్తానని రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పినట్టు ఏలేటి గుర్తు చేశారు. ఇప్పటికే అక్బరుద్దీన్ అనధికార ఉపముఖ్యమంత్రిగా ఉన్నారని ఒవైసీ భవంతులను కూల్చేందుకు ఈ ప్రభుత్వానికి దమ్ము్మ ధైర్యం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు ఏలేటి. హిందువులు ఉన్న చోట హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని మరి పాతబస్తీకి ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. పాతబస్తీకి వెళ్లే దమ్మూ ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదా లేదంటే పూర్తిగా ఒవైసీ కనుసన్నుల్లో ఈ ప్రభుత్వం పని చేస్తోందా అనే అనుమానం కలుగుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఇలాగే మజ్లిస్ పార్టీతో దోస్తీ చేస్తే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

## హైడ్రా కూల్చివేతలపై
# సీఎస్ సమావేశం

హైడ్రాకు ఇటీవల హైకోర్టు సూచించింది. ఈ క్రమంలో వివిధ అంశాలపై చర్చించేందుకు హైడ్రా, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ, నీటిపారుదల అధికారులతో సీఎస్ శాంతి కుమారి భేటీ అయ్యారు. లీగల్‌గా ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. ఈ హైడ్రా సమావేశానికి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు సీఎస్ విధివిధానాలను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని అప్పగిస్తామని సీఎస్ తెలిపారు. ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), నాలా ఎంక్రోచ్‌మెంట్ (నాలాల ఆక్రమణ), ప్రభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణలను కూడా హైడ్రా పరిధిలోకి తెస్తామని సీఎస్ తెలిపారు. వీటితో పాటుగా గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుంచి హైడ్రా పరిధిలోకి తెస్తున్నామని వెల్లడించారు.

### అదనపు సిబ్బంది నియామకం

హైడ్రా విధులను సక్రమంగా నిర్వర్తించేందుకు గానూ వారికి కావాల్సిన అదనపు అధికారులను, ఇతర సిబ్బంది నియామకాన్ని త్వరలోనే చేపడతామని సీఎస్ తెలిపారు. ప్రస్తుతం హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటు అయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన మ్యాన్ పవర్ ను కొనసాగిస్తామని తెలిపారు. పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుంచి అధికారులు, సిబ్బందిని త్వరగా కేటాయిస్తామని సీఎస్ తెలిపారు.

# రొటీన్‌కు భిన్నంగా సరిపోదా శనివారం




ఎప్పటికప్పుడు జోనర్లు మారుస్తూ సినిమాలు చేస్తున్న కథానాయకుడు నాని 'అంటే... సుందరానికి' తర్వాత నాని - వివేక్ ఆత్రేయ కలిసి చేసిన చిత్రమిది. తొలి సినిమాతో మిశ్రమ ఫలితాన్ని సొంతం చేసుకున్న ఈ కలయిక. ఈసారి ఎలాంటి ప్రభావం చూపించింది. 'సరిపోదా శనివారం' కథేంటంటే..: సూర్య (నాని)కి చిన్నప్పట్నుంచీ కోపం ఎక్కువ. ఆ కోపాన్ని అదుపులో పెట్టడం కోసం తను చనిపోతూ ఓ మాట తీసుకుంటుంది తల్లి ఛాయాదేవి (అభిరామి). అప్పట్నుంచి వారమంతా ఎంతగా కోపం వచ్చినా నియంత్రించుకుంటూ, శనివారం మాత్రమే తన కోపానికి కారణమైన వాళ్ల పని పడుతుంటాడు. వారమంతా చిత్రగుప్తుడులా చిట్టా రాసుకుంటూ, శనివారం యముడిలా చెలరేగిపోతాడన్న మాట. దాంతో ఆ గొడవలు ఇంటిదాకా వస్తుంటాయి. తండ్రి (సాయికుమార్), అక్క (అదితి) ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ఎస్.ఎల్.ఐ.సిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న సూర్య చిట్టాలోకి సీఐ దయానంద్ (ఎస్.జె.సూర్య) చేరతాడు. తన సొంత అన్న కూర్మానంద్ (మురళీశర్మ)తోనే వైరం ఉన్న సీఐ దయానంద్ కథేమిటి?అతనికీ, సోకులపాలెం అనే ఊరికీ సంబంధమేంటి? దయానంద్‌పై సూర్యకు ఉన్న కోపం, సోకులపాలేనికి ఎలాంటి మేలు చేసింది? వీళ్ల కథలోకి చారులత (ప్రియాంక మోహన్) ఎలా ప్రవేశించింది? అన్నది చిత్ర కథ! వివేక్ ఆత్రేయ మార్క్ తెలివైన కథనంతో సాగే ఓ యాక్షన్ డ్రామా ఇది. విడుదలకు ముందు చిత్రబృందం కూడా కథ కంటే, ఆ కథని ఎలా చెప్పామన్నదే కీలకం అంటూ ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టే బలమైన పాత్రలు, సంఘర్షణకి వైవిధ్యమైన కథనాన్ని మేళవించి 'సరిగ్గా సరిపోయింది' అనిపించేలా చిత్రాన్ని మలిచే ప్రయత్నం చేశాడు దర్శకుడు. ఏ కథ అయినా అమ్మ నుంచే మొదలవుతుందంటూ అమ్మ, ఆమె తన కొడుకు నుంచి తీసుకున్న మాటతోనే సినిమా ప్రారంభమవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే సినిమాకి ఈ పేరు ఎందుకో స్పష్టమవుతుంది. కథ, పాత్రల పరిచయంతో కూడిన ఆరంభ సన్నివేశాలు కాస్త నెమ్మదిగా అనిపించినా, దయా పాత్ర ప్రవేశంతో అసలు కథ ఊపందుకుంటుంది. సోకులపాలెంని ఓ వస్తువులా చూస్తూ, తన కోపాన్ని ఆ ఊరిపై చూపించే ఇన్‌స్పెక్టర్ దయ, అతనికి అన్నతో ఉన్న వైరం చిత్రంలో కీలకం. ఆరంభం, మలుపు, పీటముడి, మధ్యభాగం, ముగింపు అంటూ పార్శ్వాలుగా కథని చెప్పే ప్రయత్నం చేశాడు దర్శకుడు. మలుపు అంకం నుంచి సన్నివేశాలు ఆసక్తికరంగా సాగిపోతుంటాయి. ఆ క్రమంలోనే పరిచయమయ్యే చారులత, కూర్మానంద్ పాత్రలు... వాటి ద్వారానే అన్నదమ్ముల మధ్య సంఘర్షణ, సోకులపాలెం కథలు వెలుగులోకి వచ్చే క్రమం ప్రేక్షకుడిని సినిమాలో లీనం చేస్తాయి. సూర్య, చారులత ప్రేమకథలో వచ్చే ఈగ స్టోరీ నవ్విస్తుంది. సినిమాలో కీలకమైన ప్రతి పాత్ర వెనకా ఓ కథ ఉంటుంది. ఆ కథల్ని వివరించే క్రమంలో కొన్ని సన్నివేశాలు నెమ్మదిగా సాగుతున్న భావన కలిగినా, పీటముడి, మధ్యభాగం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లాయి. సూర్య, చారులత దగ్గరయ్యే సన్నివేశాలు... చారులతకి సూర్య తన శనివారం సంగతిని చెప్పాలనుకోవడం, ఆ క్రమంలోనే వచ్చే యాక్షన్ ఎపిసోడ్, విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. అప్పటి నుంచి కథ సూర్య వర్సెస్ దయా అన్నట్టుగా మారిపోతుంది. సోకులపాలెంలో ధైర్యం నింపడం కోసం సూర్య, చారు కలిసి ఓ వ్యూహాన్ని రచించడం, ఆ క్రమంలో అనూహ్యంగా చోటు చేసుకునే సంఘటనలు, సూర్య ఇంట్లో సాగే పోరాట ఘట్టాలు ఆకట్టుకుంటాయి. కోపం నలుగురిలో ధైర్యాన్ని నింపేలా ఉండాలంటూ పతాక సన్నివేశాల దిశగా సినిమా సాగుతుంది. నాని యాక్షన్ అవతారం ఆకట్టుకుంటుంది. సూర్య పాత్రలో ఒదిగిపోయాడు. ఉద్యోగిగా సహజ సిద్ధమైన లుక్, నటనతో ఒకవైపు అలరిస్తూనే, మరోవైపు కోపంతో రగిలిపోయే కోణాన్ని ప్రదర్శించాడు. ఎస్.జె.సూర్య పోషించిన ఇన్‌స్పెక్టర్ దయానంద్ పాత్ర సినిమాకి కీలకం. క్రూరత్వం ప్రదర్శిస్తూ, తన చూపులతోనే భయపెడుతూ విలనిజం ప్రదర్శించాడు. ఆ పాత్రకి సరైన ఎంపిక అని చాటి చెప్పారు.

చారులత పాత్రలో ప్రియాంక మోహన్ అలరిస్తుంది. నా జడ్జిమెంట్ ఎప్పుడూ తప్పే అంటూ మురళీశర్మ తెరపై కనిపించిన విధానం, ఆయన పాత్ర సినిమాకి మరో ఆకర్షణ. సాయికుమార్, అదితి బాలన్, అభిరామి, హర్షవర్ధన్, మైమ్ మధు, అజయ్ తదితరులు కీలకమైన పాత్రల్లో కనిపించి మెప్పిస్తారు.

# తమిళ పరిశ్రమలో వేధింపులు ఉంటే చెప్పండి

## చర్యలు తీసుకుంటామన్న నటుడు విశాల్

### - మలయాళ సినీరంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధింపుల పై జస్టిస్ హేమ కమిటీ




సమర్పించిన నివేదిక అక్కడి ఇండస్ట్రీని కుదిపివేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమ్మ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్‌లాల్‌పాటు మొత్తం 17 మంది పాలక మండలి సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. కమిటీలోని కొంతమంది సభ్యులపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో వారందరూ రాజీనామా చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కోలీవుడ్ నటుడు విశాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాలీవుడ్‌లో హేమ కమిటీ తరహాలలో కోలీవుడ్‌లో 10 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తాం. తమిళ చిత్ర పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ ఉన్నట్టు మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. కేరళలో ఏర్పాటు చేసిన హేమ కమిటీ లాగే తమిళనాడు నడిగర్ సంఘం ఆధ్వర్యంలో కమిటీ పెడతాం. నటీమణులు ఏవైనా సమస్యలు ఉంటే మాకు ఫిర్యాదు చేయండి. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని విశాల్ స్పష్టం చేశాడు. కేరళలో మహిళలను వేధించిన వారికి శిక్ష పడాల్సిందే. మహిళలకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతీ మగవారిపై ఉంటుందని సూచించాడు. మాలీవుడ్‌లో మహిళల లైంగిక వేధింపులతోపాటు పారితోషికాల్లో వివక్ష, షూటింగ్ లొకేషన్లలో కనీస సౌకర్యాల లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హేమ కమిటీ నివేదికలో పేర్కొంది.

## రాజమౌళితో సినిమా

# చేయాలనుంది

### - నటుడు విక్రమ్ వెల్లడి



విక్రమ్ తాజా సినిమా 'తంగలాన్' విడుదలైన అన్ని ప్రాంతాల్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమాను బాలీవుడ్‌లోనూ విడుదల చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డబ్బింగ్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 6న 'తంగలాన్' బీటౌన్‌లో విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒకే రకమైన పాత్రలంటే ఆసక్తి ఉండదు. ఒకవేళ నేను అలా చేస్తే నా అభిమానులు నిరాశ పడతారు. అలాంటి చిత్రాలు కమర్షియల్‌గా హిట్ అయినప్పటికీ ఒకేతరహా పాత్రలనే ఎందుకు ఎంచుకుంటున్నారని మీడియా కూడా నన్ను ప్రశ్నించే అవకాశం ఉంది. అది నా శైలికి భిన్నం. అందుకే ప్రతి సినిమాకు కొత్తరకంగా ప్రయత్నిస్తాను. ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటీనటులు మాత్రమే ఇలా భిన్నంగా ప్రయత్నిస్తుంటారు. నా సినిమా వస్తుందంటే నా అభిమానులు కొత్తదనాన్ని కోరుకుంటారు. నా చిత్రాలు 'అపరిచితుడు', 'పొన్నియిన్ సెల్వన్' హిందీలో మంచి విజయాన్ని సాధించాయి. త్వరలో హిందీలో విడుదల కానున్న 'తంగలాన్'ను కూడా అదేస్థాయిలో ఆదరిస్తారని ఆశిస్తున్నా. నా అభిరుచికి సరిపోయే పాత్రలు వస్తే హిందీ చిత్రాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. అలాంటి స్క్రిప్ట్‌తో ఎవరైనా సంప్రదిస్తే ఆనందంగా అంగీకరిస్తాను. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్ భారీ ప్రేక్షకాదరణను సొంతం చేసుకోవడమే కాకుండా 4 జాతీయ అవార్డులను గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. నాకు కూడా అవార్డు వచ్చిఉంటే ఇంకా సంతోషించేవాడిని.

ఆ చిత్రం చరిత్రలో నిలిచిపోతుంది. మణిరత్నం దాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. రాజమౌళితో సినిమా గురించి చర్చలు జరిపిన విషయం వాస్తవమే. ఆయనతో సినిమా చేస్తాను. కానీ, దానికి సమయం పడుతుంది. భారతదేశంలోని అత్యంత గొప్ప దర్శకుల్లో రాజమౌళి ఒకరు. మేము సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్నాం. నేను ఇప్పటివరకు చేసిన చిత్రాల్లో 'కోబ్రా' అత్యంత కష్టమైనది. కానీ, అది అనుకున్నస్థాయిలో ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేదు. ఒక నటుడిగా నాకు సంతృప్తినిచ్చింది. కొన్నిసార్లు సినిమాకు ప్రశంసలు వస్తాయి. కానీ, కలెక్షన్లు రావు. కోబ్రాలో నేను చేసిన ఎన్నో సన్నివేశాలు సవాలుగా అనిపించాయి.

## తారక రామారావుతో

# తెలుగమ్మాయి జోడీ



నందమూరి హరికృష్ణ మనవడు తారక రామారావు హీరోగా వై.వి.ఎస్. చౌదరి కొత్త సినిమా తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. 'న్యూ టాలెంట్ రోర్స్' పతాకంపై ఆయన సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో వీణారావు అనే తెలుగు అమ్మాయిని పరిచయం చేయనున్నారు. కీరవాణి దీనికి సంగీతం అందించనున్నారు. ఆ సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకునేందుకు వై.వి.ఎస్. చౌదరి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఆ వివరాలివీ.. 'న్యూ టాలెంట్ రోర్స్' ఏర్పాటు చేసిన మూడో మీడియా సమావేశమిది. మొదటి మీటింగ్‌లో హరికృష్ణ మనవడిని పరిచయం చేయనున్నట్లు ప్రకటించాం. రెండో సమావేశంలో సంగీత దర్శకులు, రచయితల గురించి వెల్లడించాం. మూడో దాంట్లో ఈ సినిమా నేపథ్యాన్ని వెల్లడించాలని నిర్ణయించుకున్నాం. నాకు అక్కినేని నాగార్జున గారు గాడ్ ఫాదర్‌తో సమానం. ఆయన పుట్టినరోజు సందర్భంగా మూడోసారి మీడియా సమావేశంతో మీ ముందుకు వచ్చాం. హరికృష్ణ గారు నాకు సోదరుడితో సమానం. వీళ్లిద్దరితో 'సీతారామరాజు' తీశాను. ఆ సినిమా తీయడం నా అదృష్టం. తెలుగంటే హరికృష్ణ గారికి ఎంతో గౌరవం. తెలుగు భాష దినోత్సవం రోజునే ఆయన మనల్ని వదిలివెళ్లడం బాధాకరం. ఆయన ఎప్పటికీ నా గుండెల్లో ఉంటారు. ఆయన రుణం తీర్చుకోలేను. ప్రత్యేకించి నాకు తెలుగు భాష అంటే ఎంతో ఇష్టం. ఇక ఈ సినిమా 1980 నేపథ్యంలో రానుంది. తెలుగు భాషకు ఇందులో పెద్దపీట వేయనున్నాం. తెలుగు భాష గొప్పతనం గురించి ప్రేక్షకులకు చెప్పాలని ఎన్నో రోజులుగా అనుకుంటున్నా. దానికి సరైన కథ ఇప్పుడు దొరికింది. ఈ సినిమాకు నేపథ్యమే బలం' అని వై.వి.ఎస్. చౌదరి చెప్పారు.

## ఫ్లాప్ అయినా

# భలేగా కలెక్షన్లు

### - ఆదిపురుష్‌పై దర్శకుడు ఓం రౌత్



రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే తాజాగా ఈ సినిమా డిజాస్టర్‌పై దర్శకుడు ఓం రౌత్ స్పందించాడు. ఆదిపురుష్ అభిమానుల అంచనాలను అందుకోలేక పోయిందని అయితే ఈ సినిమా ఫ్లాప్ అందుకున్న బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ సాధించిందని తెలిపాడు. ఇక ఆదిపురుష్ విడుదలయిన అనంతరం తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందిస్తూ.. సోషల్‌మీడియాలో ముక్కు, ముఖం తెలియని వాళ్లు చేసే ట్రోల్స్‌ను మనం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద మంచిగా ఆడింది. ఈ సినిమా తొలిరోజే రూ.70 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఓవరాల్‌గా రూ.400 కోట్లకు పైగా కలెక్షన్స్‌ను రాబట్టింది. ఇందులో తెలంగాణ. ఆంధ్రా నుంచే రూ.200 కోట్ల వరకు వచ్చాయి. దీన్ని బట్టి చెప్పవచ్చు ఈ సినిమా హిట్ అయ్యిందా అనేది అంటూ రౌత్ చెప్పుకొచ్చాడు.

# ఏసిపి డ్యూటీ చేస్తున్నారా.?

# గాలికి వదిలేసారా.?

## నాచారం, మల్లాపూర్ డివిజన్ లలో చర్యలు ఎందుకు ఉండవు

- లంచాలతో అధికారమేలుతున్న చైన్ మెన్లు
- డ్యూటీని గాలికి వదిలేసి ఫోన్లో బిజీ ఉండే ఏసీపి గిరి రాజ్
- ఈ న్యాక్ ఇంజనీర్ న్యాకే వేరు
- ఏసీ గదులకే పరిమితమైన ఉన్నత అధికారులు
- అవినీతి అక్రమాలపై చర్యలు మరిచిన జోనల్ కమిషనర్లు
- జిహెచ్ఎంసి అవినీతి అక్రమాలపై ఏసీబీ దృష్టి సారించాలి



నాచారం (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్, నాచారం డివిజన్ లలో చర్యలు తీసుకోరు ఎందుకు.?


ప్రజాప్రశ్న

ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో

అక్రమ నిర్మాణాలు

ప్రజా ప్రతినిధుల భయమా.? లేదా ఉన్నత అధికారుల అండదండలా.? లేక లంచాల మహిమా.?
పత్రికలలో అక్రమ నిర్మాణాలపై పలుమార్లు కథనాలు వచ్చిన వాటిపై చర్యలు ఉండవు ఎందువల్ల.? జిహెచ్ఎంసి లో న్యాక్ ఇంజనీర్లు టెంపరరీ స్టాఫ్ అయినా ఐఏఎస్ ఐపీఎస్ లను మించి అధికారి హోదా అనుభవిస్తున్నారు అనడంలో సందేహమే లేదనీ ప్రజలు బహాటంగా విమర్శిస్తున్నారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అయినా విసిటింగ్ అవర్స్ లో అందుబాటులో ఉంటారు వారు ప్రజల ఫిర్యాదులపై స్పందిస్తారు కానీ నాచారం, మల్లాపూర్ డివిజన్లో న్యాక్ ఇంజనీర్ స్పందించరు. స్పందనలో ఎందుకింత నిర్లక్ష్యం అంటే కాప్రా సర్కిల్ పరిధిలో ఏసీబీ గిరిరాజ్ బాధ్యత రాహిత్యమే ఇందుకు కారణమని ఆయన లంచాలలో మునిగిపోవడంతో సిబ్బంది ఆడిందే ఆటపాడిందే పాటగా వ్యవహారం నడుస్తూ పూర్తిగా సర్కిల్ అవినీతికి నిలయంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక చైన్ మన్లు అయితే చలాకీగా ఆడుతూ పాడుతూ ఫీల్డ్ లో ఉన్నామంటూ షికారులు తిరిగి డ్యూటీ కి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారు అంతా వాళ్ళ ఇష్టం అధికారులు కేవలం ఉత్సవ విగ్రహంలా మారిపోయారు పాలనా పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది. జిహెచ్ఎంసి వైపై చూడకుండా హాజరు వేసుకుని బాయ్ బాయ్ చెప్పేస్తారు. లక్షల్లో



జీతాలు వెచ్చిస్తూ ట్రాన్సఫర్ అనే పదాలకు అర్థం లేకుండా ఒకే ఏరియాలో తిష్ట వేశారు. జిహెచ్ఎంసి యూనియన్ నాయకుల అండదండలతో ట్రాన్స్ఫర్లు చేయించుకొని మరి తిరిగి అదే స్థానాలకు రావడం వెనక కారణాలేంటి.? ఇక్కడ లంచాలు బాగా అందుపుచ్చుకోవచ్చునా.? లేకపోతే డ్యూటీ చేయకున్నా అడిగే నాధుడే లేడు అన్న దమ్ము ధైర్యం ఏదైనా జిహెచ్ఎంసి లో ఉద్యోగులకు సమయపాలన లేదు. లంచాలే పరమ అవధిగా డ్యూటీ చేస్తున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు
అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రజాప్రశ్న

రంగంలోకి దిగేది ఎవరు.?

ఏసిపి అవినీతి అక్రమాలు ఆపేదెవరు.?


ప్రజాప్రశ్న

మల్లాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

### - ఇంత బాధ్యతారాహిత్యం ఉన్న ఏసీపీతో నష్టమే

కాప్రా సర్కిల్ ఏసీపి గిరిరాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు ఎందుకంటే జిహెచ్ఎంసి ఖజానాకు గండి కొట్టడం క్రింది స్థాయి జిహెచ్ఎంసి సిబ్బందికి విధులు పురమాయించడంలో పూర్తిగా విఫలమై అగ్రస్థానం స్థానంలో నిలిచేది ఈయనే నిర్లక్ష్యంలో బాధ్యతారాహిత్యంలో బెస్ట్ అవార్డు ఉంటే ఈయనే మొదటి స్థానంలో ఉంటారన్న ఆరోపణలు ఉన్నాయి. తొందరలోనే రిటైర్మెంట్ అంటూ కుర్చీలో కూర్చొని సెల్ ఫోన్ లో హాయిగా ఆడుకుంటూ, వీడియోలు చూస్తూ ప్రజలతో దుష్ప్రశలాడుతూ సమయాన్ని వెచ్చించడం లో ఈయనకు ఈయనే సాటి. మరో రెండు నెలలలో రిటైర్మెంట్ నాకెందుకు ఈ గోలలంటూ జిహెచ్ఎంసి కి వచ్చామా హాజరు వేసామా వీడియోలు చూసావా ఇంటికి వెళ్ళామా అక్రమ నిర్మాణాల వద్ద ఎవరైనా ఇస్తే తీసుకున్నామా నేల తిరిగితే జీతం తీసుకున్నామా అన్న చందంగా నడుస్తుంది కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ డ్యూటీ. ప్రజలు సమస్యలతో వచ్చిన పరిష్కరించే యాచనలో ఉండరు

### -ఏసీబీ, విజిలెన్స్ కు దాడులు చేసే దమ్ముందా.?

కాప్రాస సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం సెక్షన్ ఆఫీసర్ రామచందర్ డ్యూటీ కి రాకుండా నెలకు లక్షలలో జీతాలు తీసుకుంటారు. దానికి తోడు జిహెచ్ఎంసి పరిధిలో ఆయన చేసే సెటిల్మెంట్ లు అక్రమ దందాలు అన్ని ఇన్ని కాదు డౌట్ ఉంటే జిహెచ్ఎంసి విజిలెన్స్, ఏసీబీ అధికారులు చెక్ చేసుకోండి. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ అధికారులపై ఏసీబీ నిగా పెడితే పెద్ద పెద్ద తిమింగలాలు దొరుకుతాయి అంటూ ప్రజా ప్రతినిధులు ప్రజలు వాపోతున్నారు. ఎందుకంటే ఎక్కడా లేనంత అవినీతి ఇక్కడే జరుగుతుంది అంటున్నారు. సరైన స్పందన లభించక ప్రజలు విసుకు చెందారు. ఏసీపి స్థాయి అధికారి చైన్ మెన్ లాపై ఆధారపడడం, చైన్ మెన్ ల సంపాదనకు మించి జీవనశైలి ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో అంటూ చెప్పుకొచ్చారు ప్రజలు. ఏసీబీ గనక జిహెచ్ఎంసి పై దృష్టి సారిస్తే అవినీతిని నిర్మూలించే దిశగా అడుగులు పడినట్టే అంటూ ప్రజలు సూచిస్తున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ స్థాయి వరకు సమస్యలు వెళ్లిన కాప్రా జిహెచ్ఎంసి అధికారుల తీరు మారడం లేదన్న నిస్పహత ప్రజల్లో కనిపిస్తుంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి స్పందించి ఇక్కడ అవినీతి ఆక్రమాలను కట్టడి చేస్తారో లేక జిహెచ్ఎంసిలో ఇది సాధారణమే అంటూ వదిలేస్తారో వేచి చూద్దాం.

## అంగ ప్రదక్షిణ భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేస్తాం

**- టిటిడి జేఈఓ వెంకయ్య చౌదరి**

**టిటిడి జాయింట్ ఈఓతో ఫోన్లో మాట్లాడిన ప్రజా ప్రశ్న ఎడిటర్**





తిరుపతి ( ప్రశ్న న్యూస్ ) తిరుమల శ్రీవారి అంగ ప్రదక్షిణ దర్శనానికి మెరుగైన ఏర్పాట్లు చేస్తామనితిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి అన్నారు. ఈ మేరకు ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ విజయ్ కుమార్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జేఈఓతో ఫోన్లో మాట్లాడారు. తాను బాధ్యతలు తీసుకున్నాక టిటిడి శ్రీవారి భక్తులకు అందించే సౌకర్యాలపై ఇప్పటి వరకు ఎలాంటి అర్జీలు రాలేదని వెంకయ్య చౌదరి తెలిపారు. దీంతో భక్తుల ఇబ్బందులపై ఈఓ దృష్టికి ప్రజా ప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ తీసుకెళ్లగా వెంకయ్య చౌదరి సానుకూలంగా స్పందించారని ఎడిటర్ విజయ్ కుమార్ వెల్లడించారు. భక్తులకు వివిధ రకాల దర్శన ఏర్పాట్లపై సమీక్షించి సానుకూలంగా ఏర్పాట్లు చేస్తామని భక్తులకు గతంలో కంటే మెరుగైన సేవలు అందించి వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని జేఈఓ చెప్పారన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

**- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**కరీంనగర్,** (ప్రశ్న న్యూస్): కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించు కొని కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌టీఎల్ కింద చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

# అత్యంత అధ్వానంగా ఉప్పల్ గ్రౌండ్ నిర్వహణ

- ఎక్కడ చెత్త అక్కడే తీసే నాధుడు ఎక్కడ.?
- స్పోర్ట్స్ అధికారుల నిర్లక్ష్యంతో రోజురోజుకు దిగజారిపోతున్న గ్రౌండ్ నిర్వహణ
- స్పోర్ట్స్ అధికారులు, సిబ్బంది పట్టించుకోరు సమస్యలు తీర్చరు







**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం పక్కకు ఉన్న గ్రౌండ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నిర్వహణలో అధికారులు, సిబ్బంది పూర్తిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పాదాచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది ఉన్న శుభ్రపరచకుండా ఎక్కడ చెత్త అక్కడే ఉండడంతో దుర్గంధం వ్యాపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రౌండ్లో పాదాచారుల కోసం సరైన సౌకర్యాలు లేవని నిధులు ఉన్న మరమ్మత్తులు చేయించకుండా వాటిని సద్వినియోగం చేయకుండా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రౌండ్ పరిధిలో వాటర్ బాటిల్లు, పాలిథిన్ కవర్లు, ఇతర చెత్తాచెదారం దర్శనమిస్తున్న స్పోర్ట్స్ అధికారులు పట్టించుకోకపోవడం వాళ్ల బాధ్యతారహిత్యానికి నిదర్శనంగా మారింది. గతంలోనూ స్పోర్ట్స్ అధికారుల నిర్లక్ష్యం పై పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు స్పందించకపోవడం విడ్డూరంగా మారింది. ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత రాహిత్యంగా తమ విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రౌండ్ ఇంచార్జ్ ఇంత నిర్భక్షంగా వ్యవహరిస్తున్న ఇప్పటివరకు ఆయన పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా మారండి. ఇక స్థానిక కార్పొరేటర్ పేరుకే అన్నట్లుగా మారింది పరిస్థితి ఏ రోజు స్థానిక సమస్యలపై పట్టించుకున్న సందర్భం లేదు. సమస్యలు తీర్చిన దాఖలాలు లేవు ఇలాంటి కార్పొరేటర్ల వల్లనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజురోజుకు ప్రజల సమస్యలు ఎక్కువవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రజల సేవ పేరుతో గెలిచి కాలక్షేపంగా మార్చుకున్న కార్పొరేటర్లు ఇప్పటికైనా తమ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు తీర్చడంలో దృష్టి సారిస్తే బాగుంటుందని గ్రేటర్ వాసులు కోరుతున్నారు.

### అత్యంత అద్వానంగా మూత్రశాలలు..

గ్రౌండ్ లోపల మూత్రశాల నిర్వహణ అత్యంత అద్వాన్నంగా మారింది వాటిని శుభ్రపరచే నాథుడు లేకుండా పోయాడు మూత్రశాల పక్కకు డిస్మెంటల్ మట్టి, చెత్త, రాళ్లు ఇలా ఏమి పడితే అవి అడ్డదోడ్డంగా ఏక్కడ పడితే అక్కడ పడి ఉండడంతో గ్రౌండ్ లో ముత్రశాలలు లేక పాదాచారులు, వృద్ధులు, పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు. న వాటిని మరమ్మతులు చేయరు పూర్తి స్థాయిలో శుభ్రపరచరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కన డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఉన్న ఒక్కరోజు డిపిడి కమిషనర్ తనకేది చేసిన పాపాన పోలేదు అధికారుల సిబ్బంది అసలే పట్టించుకోరు ఉన్నత అధికారులు అయిన డిసి, జోనల్ కమిషనర్లు ఎప్పుడూ చూడరు ఇక్కడ పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో వాళ్లకు అసలే తెలియదు. కనీసం పత్రికలో వచ్చిన కథనాలపై కూడా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ స్పందించకపోవడం ప్రజల దురదృష్టమా వాళ్ళ బాధ్యతరాహిత్యం వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588